ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత మంగళవారం గరిష్ఠం : 38.0 కనిష్ఠం : 25.0

ANDHRAJYOTHY

5



అనంతపురం

జిల్లా వార్తలు

బుధవారం 11 జూన్ 2025



అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగు మహిళలు, జగన్ ఫొటోల దహనం



కక్కలపల్లి కాలనీ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగు మహిళలు, జగన్ పత్రికను దహనం చేస్తున్న మహిళలు, టీడీపీ శ్రేణులు

కదం తొక్కిన తెలుగు మహిళలు





జగన్ చానల్, పత్రికను మూసేయాలని డిమాండ్

అమరావతి మహిళలపై వ్యాఖ్యలకు తీవ్ర నిరసన

అనంతపురం అర్బన్/రూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మహిళా లోకాన్ని అవమానించే విధంగా వ్యవహరించిన జగన్ పత్రిక, చానల్‌ను మూసివేయాలని తెలుగు మహిళలు అన్నారు. జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాస్‌రావు, కృష్ణంరాజుతోపాటు ఆ మీడియా సంస్థ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఆందోళన చేపట్టారు. కక్కలపల్లి కాలనీ నరిగమ్మ గుడి నుంచి కళ్యాణదుర్గం బైపాస్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతపురం నగరంలో క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా అంబేడ్కర్ విగ్రహం వరకు టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద జగన్ ఫొటో, పత్రిక ప్రతులను దహనం చేశారు. జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ పత్రిక ప్రతులను దహనం చేశారు. జగన్ చానల్, పత్రికను బ్యాన్ చేయాలని నినదించారు. అమరావతిపై నీచమైన వ్యాఖ్యలు చేయడమే కాకుండా సమర్థించుకుంటున్నారని సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చానల్ ఇంత నీచంగా మాట్లాడుతుంటే దాని యజమానులు భారతీ రెడ్డి, జగన్ రెడ్డి ఖండించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కృష్ణంరాజును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లక్ష్మీదేవి, మాజీ మేయర్ స్వరూప, నాయకులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, గంగారామ్, గాజుల ఆదెన్న, సరిపూటి రమణ, స్వప్న, సంగా తేజస్విని, విశాలాక్షి, సరళ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాన్యువల్ కౌన్సెలింగ్‌పై హర్షం

మంత్రి లోకేశ్ చిత్రపటానికి క్షీరాభిషేకం



మంత్రి లోకేశ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయ నేతలు

అనంతపురం విద్య, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఎస్జీటీల బదిలీలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయం తీసుకోవడంపై టీచర్లు, సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగర పరిధి పంగల్ రోడ్డులోని ఆర్డీటీ ఆడిటోరియంలో ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించారు. పలు సంఘాల నాయకులు.. విద్యాశాఖ మంత్రి లోకేశ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వెబ్ కౌన్సెలింగ్ బదులు మాన్యువల్‌గా నిర్వహించాలని తాము విజ్ఞప్తి చేయగా మంత్రి అంగీకారం తెలపడం ఆనందంగా ఉందని సంఘాల నాయకులు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 4 వేల మందికి ప్రమోషన్లు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామలింగప్ప, కార్యదర్శి కాశీనాథ్, నాయకులు జైపాల్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన వెంకటశివుడు యాదవ్



సీఎం చంద్రబాబును కలిసిన వెంకటశివుడు యాదవ్, ఆయన కుటుంబ సభ్యులు

అనంతపురం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఏపీ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన కార్యాలయంలో కలిశారు. కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును సన్మానించారు. తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేసి ఆశీస్సులు పొందారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవికి వన్నెతెచ్చేలా పనిచేయాలని సీఎం చంద్రబాబు.. వెంకటశివుడు యాదవ్‌కు సూచించారు. ఇదే సందర్భంలో శివుడి కుమార్తె, కుమారుడితోనూ చంద్రబాబు ముచ్చటించారు.

తాగునీటి పథకం ఆగకూడదు

కలెక్టర్ ఆదేశాలు..

6

ఏపీ సాకులు ..!

అర్ధరాత్రి తర్వాత ఏఓల బదిలీ జాబితా విడుదల

ఆపేయాలని మంత్రి కార్యాలయం ఆదేశం

ఆందోళనలో వ్యవసాయ అధికారులు

7

నిర్లక్ష్యం ఖరీదు..!

తన్మయి హత్యకు దర్యాప్తు లోపమే కారణం

లాడ్జిలో దాచి.. పోలీసుల ఎదుట నరేష్ కథలు

నమ్మి వదిలేయడంతో పథకం ప్రకారం హత్య

దర్యాప్తులో నిజాలను దాస్తున్న పోలీసు అధికారులు

వన్‌టౌన్ సీఐ రాజేంద్రనాథ్‌యాదవ్‌పై సస్పెన్షన్ వేటు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఇంటర్ విద్యార్థిని తన్మయి(19) హత్య కేసు మిస్టరీ వీడింది. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో వదిలించుకునేందుకు ఆమెను ప్రియుడు నరేష్ హత్య చేసినట్లు తేలింది. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జగదీష్ ఈ వివరాలను మంగళవారం వెల్లడించారు. ఇంటి నుంచి వెళ్లింది మొదలు హత్య జరిగే వరకూ జరిగిన పరిణామాలలో పోలీసులు కొన్నింటిని దాచినట్లు స్పష్టంగా అర్థమౌతోంది. 'రామకృష్ణ కాలనీకి చెందిన ఎరుకల లక్ష్మీపతి కూతురు తన్మయికి ఆరో రోడ్డుకు చెందిన రామాంజనేయులు కుమారుడు నరేష్ మూడు నెలల క్రితం పరిచమయ్యాడు. తన్మయి ఇంటి సమీపంలోని (మిగతా 6లో)

కఠిన శిక్ష పడేలా చూడండి

హత్య.. అత్యాచార ఘటనలపై సీఎం చంద్రబాబు

సీఎస్, డీజీపీతో సమీక్ష



6

ఉమ్మడి అనంతపురంలో జరిగిన విద్యార్థిని హత్య, బాలికపైఅత్యాచారం ఘటనలపై రాష్ట్ర ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

సంపద సృష్టి.. సంక్షేమం అమలు

ఇదే ఎన్డీయే మార్క్ పాలన

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



వృత్తినిపుణుల సదస్సులో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్

అనంతపురం సెంట్రల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): సంపదను సృష్టించడం, సంక్షేమాన్ని అమలు చేయడం రెండు ఎన్డీయే పాలనకు మార్క్ అని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ అధ్యక్షతన వృత్తి నిపుణుల సదస్సును మంగళవారం నిర్వహించారు. వికసిత్ భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అనే అంశంపై సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మంత్రితో పాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకుడు సందిరెడ్డి శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి, పలువురు డాక్టర్లు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. పేదలకు గృహాలు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర కనీస సౌకర్యాలను అందించి మెరుగైన జీవన విధానాలను అలవర్చామన్నారు. స్వయం ఉపాధికోసం ముద్రా రుణాలను అందించి ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. పారిశ్రామిక రంగంలో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేయించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు అన్ని వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు రోడ్లు, భవనాల అతిథిగృహంలో మీడియా సమేశం నిర్వహించి మొక్కలు నాటారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రగతి: దగ్గుపాటి

డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పరుగులు పెడుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వంలో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని, కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ పట్టాలెక్కిన తరువాత 82కేంద్ర పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, బీజేపీ నాయకులు చిరంజీవిరెడ్డి, రావి చైతన్యకిషోర్, అశోక్‌రెడ్డి, శివశంకర్, శాంతకుమార్, మల్లారెడ్డి, నరేంద్ర, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పదే పదే చెబుతున్నా పట్టించుకోరా..?

మాతాశిశుమరణాల సమీక్షలో డీఎంహెచ్ఓ ఆగ్రహం



మాతాశిశుమరణాల సమీక్షలో డాక్టర్లు,సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఎంహెచ్ఓ డాక్టరు ఈబీ దేవి

అనంతపురం టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పదే పదే చెబుతున్నా మాతా శిశు మరణాలు నియంత్రించలేకపోతే ఎలా అని డాక్టర్లు, వైద్య సిబ్బందిపై డీఎంహెచ్ఓ డాక్టరు ఈబీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో గతనెలలో జరిగిన మాతా శిశు మరణాలపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. తొలుత ఆయా ప్రాంతాలలో జరిగిన మాతాశిశుమరణాలపై ఆరా తీశారు. కారణాల గురించి ప్రశ్నించారు. ఇందుకు డాక్టర్లు ,సిబ్బంది స్పందిస్తూ ఫలానా గర్భిణికి ఫలానా సమస్య ఉండేది. ఫలానా సమస్య వల్ల మరణించారు అంటూ వివరించారు. ప్రతిసారీ హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారు ప్రసవం పొందేవరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని చెబుతున్నా ఎందుకు పట్టించుకోలేదని డీఎంహెచ్ఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడకు ఏవేవో కథలు చెప్పడం సరికాదని మండిపడ్డారు. ఇకనుంచైనా మాతా శిశుమరణాలు రిపీట్ కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో నోడల్ ఆఫీసర్ డాక్టరు యుగంధర్, డాక్టర్లు నిషార్‌బేగం, నవీన్‌కుమార్, శంకరనాయక్, ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పాయింట్లు.. జాయింట్లు ..!

మొన్న కళ్యాణదుర్గం ప్రాంతంలో స్కూల్ అసిస్టెంట్ రాఘవేంద్ర అదనంగా వేసుకున్న ఓల్డ్ స్టేషన్ పాయింట్లు 24ను అక్కడి మండల విద్యాశాధికారి తొలగించారు. అయినా డీఈఓ ఆఫీస్‌లో మళ్లీ యాడ్ చేశారు. దీనిపై లిఖిత పూర్వకంగా డీఈఓకే ఫిర్యాదులు వెళ్లాయి. పత్రికల్లో వచ్చింది. ఆర్‌జేడీ విచారణకు ఆదేశించారు. అయినా చర్యలు తీసుకోవడంలో డీఈఓ మెతక వైఖరి అవలంభిస్తున్నారు.

అనంతపురం పాతూరులోని ఓ స్కూల్‌లో పనిచేసే సోషల్ స్కూల్ అసిస్టెంట్ రెండేళ్లలోపు రిటైర్ కావాల్సి ఉంది. అయితే ఇటీవల రిక్వెస్ట్ బదిలీకి అప్లై చేశారు. తాను ఆశించిన ప్లేసుకు ఆర్డర్ రాలేదు. అరవింద్‌నగర్‌లోని ఓ హైస్కూల్‌కు ఆర్డర్ వచ్చింది. ఈ నెల 9న విధుల్లో చేరాలని ఆదేశాలున్నా ఆమె ఇంత వరకూ చేరలేదు. ఆమెకు విద్యాశాఖాధికారులు సైతం మద్దతు తెలుపుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

హిందూపురంలోని ఓ స్కూల్‌లో ఉన్న ఒక పోస్టుకు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లకు ఆర్డర్ ఇచ్చారు. ఇది నిబంధనలకు విరుద్ధం. ఇదే పెద్ద ట్విస్టు అనుకుంటుంటే....ఆ హెచ్ఎం కూడా నాకు ఎందుకు సమస్య అంటూ ఇద్దరినీ విధుల్లో చేర్చుకున్నారట. అయినా విద్యాశాఖాధికారులు మౌనపాత్ర వహిస్తున్నారు.

మండలంలో తీసేసినా డీఈఓ ఆఫీస్‌లో యాడ్

అడ్డగోలుగా 24 ఓల్డ్ స్టేషన్ పాయింట్లు

వందలాది మంది అక్రమ మార్గంలో ...

లాగిన్ పాస్ వర్డ్ చేతులు మారుతోందా..?

డీఈఓ ఆఫీస్‌లో దొంగలు పడ్డారా....!

చర్యలు తీసుకోవడంలో డీఈఓ విఫలం



ప్రమోషన్ల కౌన్సెలింగ్ దృశ్యాలు(ఫైల్)

అనంతపురం విద్య, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల బదిలీల్లో అనేక అక్రమాలు జరుగుతున్నా, ఉన్నతాధికారులు మౌనంగా ఉండిపోతు న్నారు. అక్రమంగా పాయింట్లు వేసుకున్న వారిని గుర్తించి, చెక్ పెట్టాల్సింది పోయి, డీఈఓ ఆఫీస్‌లోనే మద్దతుగా నిలుస్తున్నారు. వందలాది మంది టీచర్లకు అనర్హులైనా ఓల్డ్ స్టేషన్ పాయింట్లు 24 వేయడం, అవివాహిత మహిళా టీచర్లకు 5 పాయింట్లు వేయడం చూస్తుంటే.. ఏ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు ఫిర్యాదులు చేస్తే చూస్తాం...పరిశీలిస్తాం, పరిష్కరిస్తాం" అంటూ చెప్పి, గ్రీన్ ఇంకుతో ఇన్నియల్ వేయడం మినహా ఏవీ పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంఈఓల స్థాయిలో తొలగించిన అడ్డగోలు పాయింట్లు కూడా మళ్లీ యాడ్ కావడం చూస్తుంటే, ఇంటి దొంగలు ఎంత చాకచక్యంగా పని చేస్తున్నారో ఊహించుకోవచ్చని టీచర్లు, సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కుప్పలు తెప్పలుగా అక్రమాలు

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల నేపథ్యంలో కుప్పలు తెప్పలుగా అక్రమాలు జరిగాయి. ఓల్డ్ స్టేషన్ పాయింట్ల వేసుకున్న టీచర్లు భారీగా ఉన్నారు. గతంలో 84 మంది వరకూ ఎస్జీటీలు ఓల్డ్ స్టేషన్ పాయింట్లు వేసుకున్నట్లు ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. దీనిపై ఎంఈఓలతో విచారణ చేయిస్తాం, తొలగిస్తామంటూ విద్యాశాఖాధికారులు గొప్పలు పోయారు. హేతుబద్ధీకరణ అయిన టీచర్లు (మిగతా 6లో..)

ఏ.. లోఫర్..! నేను కాదు నువ్వే..!

ఒకరికొకరు ఫోన్లో తిట్టుకున్న అధికారులు

కళ్యాణదుర్గం ట్రాన్స్‌కోలో ఏడీ వర్సెస్ ఏఈ

కళ్యాణదుర్గం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కళ్యాణదుర్గం ట్రాన్స్‌కోలో ఉద్యోగుల మధ్య బూతు మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఏడీ వర్సెస్ ఏఈ మధ్య ఫోన్లో సాగిన తిట్లు హాట్ టాపిక్‌గా మారాయి. మూడు రోజుల కిందట ఇద్దరు అధికారులు తిట్టుకున్న అంశం ఆలస్యంగా వెలుగు చూసింది. కళ్యాణదుర్గం ట్రాన్స్‌కో ఏడీ గురురాజ్, కళ్యాణదుర్గం రూరల్ ఏఈ మహమ్మద్ సలీమ్ ఒకరినొకరు ఫోన్లో అసభ్యకరంగా తిట్టుకున్నారు. విద్యుత్ సర్వీసు బకాయిల వసూళ్లలో ఏడీ గురురాజు, ఏఈల మధ్య ఫోన్లో వాగ్వాదం నడిచింది. మాటా మాటా పెరగడంతో ఏయ్ లోఫర్ అంటే కాదు నువ్వే లోఫర్ అంటూ చిన్న పిల్లల మాదిరి తిట్టుకున్నారు. ఏఈ మహమ్మద్ సలీమ్ మాటలకు ఆవేదన చెందిన ఏడీ గురురాజు విషయాన్ని జిల్లా ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా ఉన్నతాధికారులు కూడా ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడంతో మనస్తాపం చెందిన గురురాజ్ లాంగ్ లీవ్‌లో వెళ్లిపోయినట్లు సమా చారం. ఈ విషయమై ట్రాన్స్‌కో డీఈ రాజశేఖర్‌ను వివరణ కోరగా ఫోన్లో ఇరువురు తిట్టుకున్న మాట వాస్తవమేనన్నారు. విషయాన్ని ఎస్ఈకి ఫిర్యాదు చేశామని, చర్యలు తీసుకుంటామని వివరించారు.



కళ్యాణదుర్గం ట్రాన్స్‌కో కార్యాలయం

ఎస్జీటీల కౌన్సెలింగ్‌లో గందరగోళం

ఫిర్యాదులు పరిష్కరించి ప్రారంభించాలని డిమాండ్

విద్యాశాఖ అధికారులతో సంఘాల నేతల వాగ్వాదం

సర్దిచెప్పిన డీఈఓ.. ప్రిఫరెన్షియల్ కౌన్సెలింగ్ ఆరంభం

రాత్రి 10.30 గంటల తరువాత మొదలైన ప్రక్రియ

6

ఎప్పుడు మొదలౌతుందో తెలియక.. గురువుల బడలిక





కౌన్సెలింగ్‌కు వచ్చిన ఉపాధ్యాయుల నిరీక్షణ

అన్నదాత నేత్రదానం


నేత్రాలను అందజేస్తున్న మృతుడి సోదరులు

పుట్లూరు, జూన్10(ఆంధ్రజ్యోతి): అన్నదాత నేత్రాలను దానం చేయడం ద్వారా ఆ కుటుంబం గొప్ప మనసు చాటుకుంది. మండలంలోని మడుగుపల్లికి చెందిన రైతు బాలిరెడ్డి (50) నేత్రాలను దానం చేశారు. బాలిరెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. రైతుకు భార్య సరస్వతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సోదరులు నాగేశ్వర్‌రెడ్డి, గోపాలరెడ్డి తమ సోదరుడి నేత్రాలు మరొకరికి ఉపయోగపడాలన్న ఆలోచనతో నేత్రదానం చేయాలని నిర్ణయించుకున్నారు. విషయాన్ని నార్పలకు చెందిన ఓ వ్యక్తికి ఫోన్‌చేసి చెప్పారు. హుటాహుటిన మడుగుపల్లికి వచ్చి నేత్రాలు సేకరించి, అనంతపురం తరలించారు. రైతు కుటుంబీకులను గ్రామస్థులు అభినందించారు.


బాలిరెడ్డి (ఫైల్)

గేదెను తప్పించబోయి ఆటో బోల్తా

ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు


శివవేణి మృతదేహం

కూడేరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని జల్లిపల్లి సమీపాన అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారిపై మంగళవారం గేదెను తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో అనంతపురానికి చెందిన శివవేణి (28) మృతిచెందగా.. ఆమె భర్త, కుమారుడు, మరొకరికి గాయాలయ్యాయి. సీఐ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనంతపురంలోని కోర్టు రోడ్డులో నివాసముంటున్న ఆనంద్, అతడి భార్య శివవేణి, కొడుకు విక్రాంత్, మరో మహిళ పద్మావతి ఆటోలో ఉరవకొండ మండలం పెన్నోబులం లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు. జల్లిపల్లి దాటాక ప్రధాన రహదారిపై గేదె అడ్డు రావడంతో తపించే ప్రయత్నంలో ఆటో బోల్తాపడింది. ప్రమాదంలో శివవేణి దుర్మరణం చెందింది. ఆటోలోని మిగతా ముగ్గురు గాయపడగా.. వారిని హైవే అంబులెన్స్‌లో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

శతక్కొట్టిన పూర్ణచంద్రిక

హ్యాట్రిక్ వికెట్లు సాధించిన గోపీచందన.. నెల్లూరుపై అనంత ఘన విజయం



సెంచరీ చేసిన పూర్ణచంద్రిక, హ్యాట్రిక్ సాధించిన గోపీచందన

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీల్లో అనంతపురం జిల్లా జట్టు ఘనవిజయం సాధించింది. నెల్లూరులో మంగళవారం ఆంధ్రాక్రికెట్ అండర్-15 రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. తొలి మ్యాచ్‌లో అనంతపురం.. నెల్లూరు జట్టుతో తలపడింది. మొదట బ్యాటింగ్ చేసిన అనంతపురం నిర్ణీత 25 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 263 పరుగుల భారీ స్కోరు చేసింది. పూర్ణచంద్రిక ఆకాశమే హద్దుగా చెలరేగింది. అజేయ సెంచరీ(89 బంతుల్లో 22 బౌండరీలతో 131నాటౌట్) ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించింది. హుసునారా అజేయ హాఫ్ సెంచరీ (65) సాధించింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెల్లూరు 22.4 ఓవర్లలో 59 పరుగులకే ఆలౌటైంది. అనంత బౌలర్ గోపీచందన హ్యాట్రిక్ వికెట్లు సాధించింది. మాన్విత, సంజన చెరో 2 వికెట్లు తీశారు. దీంతో అనంతపురం 204 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది.

ఐదు మండలాల్లో వర్షం

రూ.29.70 లక్షల విలువైన పంటనష్టం

అనంతపురం అర్బన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఐదు మండలాల్లో సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. రాయదుర్గంలో 14.2 మి.మీ వర్షపాతం నమోదైంది. బ్రహ్మసముద్రం 11.4, కంబదూరు 6.4, కుందుర్పి 5.6, గుమ్మఘట్ట 3.4 మి.మీ వర్షం కురిసింది. కణేకల్లు, పెద్దపప్పూరు, కంబదూరు మండలాల్లో 10మంది రైతులకు సంబంధించి 14.40 హెక్టార్లలో రూ.29.70 లక్షల విలువైన అరటి, బీర పంటలు దెబ్బతిన్నాయి.

ఎస్‌జీటీల కౌన్సెలింగ్‌లో గందరగోళం

అనంతపురం విద్య, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఎస్‌జీటీల బదిలీ కౌన్సెలింగ్ తీవ్ర గందరగోళం నడుమ మంగళవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో ప్రారంభమైంది. అనంతపురం శివారులోని ఆర్డీటీ ఆడిటోరియంలో బదిలీల కౌన్సెలింగ్‌కు విద్యాశాఖాధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు అధికారులు తెలిపారు. దీంతో ఉమ్మడి జిల్లా నుంచి వందలాది మంది ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు ఆర్డీటీ ఆడిటోరియం ప్రాంగణానికి చేరుకున్నారు. అయితే పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుంచి కౌన్సెలింగ్ లింకులు రాలేదని జాప్యం చేశారు. సాయంత్రం 5 గంటలకు ఆ తర్వాత 7 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభం అవుతుందని చెప్పారు. చివరకు ఏ సమయానికి మొదలౌతుందో స్పష్టత ఇవ్వలేకపోయారు. రాత్రి 9:30 సమయంలో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు తొలి 30 మంది టీచర్లను ఆడిటోరియం లోపలికి పిలిచారు. ఇదే సమయంలో పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీచర్లు, కౌన్సెలింగ్‌ను అడ్డుకున్నారు. ఉపాధ్యాయుల అక్రమ పాయింట్లు, స్పౌజ్ పాయింట్లపై తొలి రోజే ఫిర్యాదులు చేశామని, వాటిని పరిష్కరించకుండా కౌన్సెలింగ్ ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. సీనియార్టీ జాబితాలో అనేక తప్పులు ఉన్నాయని వాటిని సరిదిద్దిన తర్వాతే తుది జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు కౌన్సెలింగ్ నిలిపివేయాలని పట్టుబట్టారు. డీఈఓ ప్రసాద్ బాబుతో వాగ్వాదానికి దిగారు. కౌన్సెలింగ్‌ను అడ్డుకోవడంతో చివరకు పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. చర్చల తరువాత ప్రిఫరెన్షియల్ కేటగిరీలో 1 నుంచి 150 వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని డీఈఓ సర్ది చెప్పారు. ఫిర్యాదులను బుధవారం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రాత్రి 10.30 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభం అయ్యింది.


కౌన్సెలింగ్ ఆపాలని డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు


ప్రిఫరెన్షియల్ కౌన్సెలింగ్ మొదలయ్యాక రాత్రి 11 గంటల సమయంలో సందడి


కౌన్సెలింగ్ ఎప్పుడు మొదలౌతుందో తెలియక ఆవరణలో ఉపాధ్యాయుల నిరీక్షణ

నార్పలలో పగలే చోరీ

రూ.10.30లక్షల అపహరణ


నగదు చోరీ చేసిన బీరువా ఇదే

నార్పల, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సుల్తాన్‌పేట కాలనీలో మంగళవారం పట్టపగలే వేరుశనగ వ్యాపారి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కాలనీకి చెందిన వేరుశనగ వ్యాపారి అట్టే నాగరాజు ఎప్పటిలాగానే వ్యాపారం నిమిత్తం గ్రామాలకు వెళ్లిపోయాడు. ఇంట్లో నాగరాజు భార్య ఓ ఫంక్షన్ నిమిత్తం బయటి గ్రామానికి వెళ్లారు. దీన్ని గమనించిన దుండగులు తలుపు తాళాలు రాడ్లతో పగుల గొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాను పగలగొట్టి అందులోని రూ.10.30లక్షలు ఎత్తుకెళ్లారు. కొంతసేపటి తర్వాత బాధితులు ఇంటికి తిరిగి వచ్చారు. అయితే అక్కడ చోరీ జరిగిన ఆనవాళ్లు కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ సాగర్ క్లూస్ టీంను పిలిపించి, వేలిముద్రలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పాయింట్లు.. జాయింట్లు ..!

(5వ పేజీ తరువాయి)

ఓల్డ్ స్టేషన్‌లో రెండేళ్లు, నాలుగు ఏళ్ల సర్వీస్ ఉన్న టీచర్లు కూడా 24 పాయింట్లు వేసుకున్నవాళ్లు భారీగా ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి అక్రమార్కులపై భారీగా ఫిర్యాదులు వెళ్లినా చర్యలు లేవు. మండల స్థాయిలో అక్రమాలు జరిగితే, డీఈఓ ఆఫీస్‌లో కట్టడి చేయాలి. కానీ వారే చేతులు ఎత్తేశారు.

ఐటీ సెల్‌లో ఏం జరుగుతోంది?

జిల్లా విద్యాశాఖలోని ఐటీ సెల్‌ని అక్రమాలకు వేదికగా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హత లేని అడ్డగోలు ఓల్డ్ స్టేషన్ పాయింట్లు వేడయం, పీహెచ్ సర్టిఫికెట్ లేనివాళ్లను తిరస్కరించకుండా బదిలీలు, ప్రమోషన్లలో అందలం ఎక్కించడం, లేని వేకెన్సీలు చూపడం, ఉన్న వేకెన్సీలు చూపకుండా జిమ్మిక్కులు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎంఈఓ స్థాయిలో ఓ టీచర్ అదనంగా పాయింట్లు వేసుకుంటే డీఈఓ స్థాయిలో ఎడిట్ చేసి తగ్గించే వెసలుబాటు అధికారం, ఉంటుంది. ఈ పని డీఈఓ చేయలేరు కాబట్టి, ఆయన తరపున ఐటీ సెల్‌లోని అధికారులే చేయాలి. అయితే వడబోత(ఫిల్టరేషన్) చేయకపోవడంతోనే ఎడాపెడా అక్రమంగా పాయింట్లు వేసుకున్న వాళ్లు ఫైనల్ సీనియారిటీ లిస్టులో కూడా వచ్చి బదిలీలు, ప్రమోషన్లలో లబ్ధిపొందుతున్నారు. టీచర్ల బదిలీల నిర్వహణకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ కీలకం. ఈ పోర్టల్ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఐటీ సెల్ అధికారుల వద్దే ఉంటుంది. అత్యంత కీలకమైన పాస్వర్డ్, యూజర్ ఐడీ ఐటీ సెల్ వద్దే ఉన్నప్పుడు, వాళ్లకు తెలియకుండా ఇతరులు అదనపు పాయింట్లు ఎలా వేస్తారన్నది ప్రశ్నార్థకంగా నిలుస్తోంది. ఐటీ సెల్ వద్ద ఉండే ఈ కీలక పాస్వర్డ్ పని విభజనలో భాగంగా ఇతరులకు అప్పగించినా, ఒక వేళ పాస్ వర్డ్ ఇతరుల చేరినా బయటి వ్యక్తులు అదనపు పాయింట్లు యాడ్ చేసే అవకాశం ఉంటుంది. ఇదే జరిగింది అనుకుంటే అదనపు పాయింట్లు ఎవరు వేస్తున్నారు...? ఏ సిస్టమ్ లేదా లాప్‌టాప్ నుంచీ వేస్తున్నారో కూడా గుర్తించకుండా, ఎలాంటి విచారణ చేయకుండా మౌనంగా ఉండటం ఎందుకనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

అక్రమార్కులపై చర్యలేవీ..?

ఫిర్యాదులపై స్పందించాల్సిన అధికారులు చేతులెత్తేశారు. సంఘాల నాయకులు, బాధిత టీచర్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గతంలో 2021 బదిలీల్లో అడ్డగోలుగా ప్రిఫరెన్షియల్, స్పౌజ్ పాయింట్లు వాడిన టీచర్లపై అప్పటి డీఈఓ, ప్రస్తుత ఆర్‌జేడీ శామ్యూల్ విచారణ చేయించి చర్యలు తీసుకున్నారు. పదుల సంఖ్యలో టీచర్లను సస్పెండ్ చేశారు. కొందరిపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ నమోదు చేశారు. అయితే ఇప్పుడు డీఈఓ ప్రేక్షకపాత్ర పోషిస్తుండటంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి.

మాన్యువల్‌లో మరిన్ని అక్రమాలకు ఊతం

ఇప్పటికే హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు, ప్రమోషన్లు జరగాయి. ఎస్‌జీటీల కౌన్సెలింగ్ మొదలైంది. మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్‌లో జరిగే అక్రమాలను కట్టడి చేయలేకపోయారు. ఇక మాన్యువల్‌గా జరిగే వాటికి చెప్పనలవి కానివి. ఎస్‌జీటీలు 4,648 మందిబలీలకు అప్లై చేసుకున్నారు. మాన్యువల్‌గా జరిగే బదిలీల్లో అక్రమాలకు కళ్లెం వేయకుంటే చాలా మంది అర్హులైన టీచర్లకు భారీగా అన్యాయం జరుగుతుంది. ఆర్‌జేడీ దృష్టి సారించకుంటే అనంతపురం జిల్లాలో బదిలీల్లో మరిన్ని అక్రమాలు జరిగే అవకాశం తథ్యం.

తాగునీటి పథకం ఆగకూడదు: కలెక్టర్

అనంతపురం టౌన్/కల్చరల్/న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగిపోకూడదని అధికారులు, కాంట్రాక్టర్లకు కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళ వారం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం అమలుపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మిక నాయకులు విధుల్లో చేరాలని కోరారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కార్మికులకు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పథకం ఆగిపోకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సురేష్, ఈఈ మురళి, సీఐటీయూ నేత ఓబులు, కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందు ధర్నా


కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, తాగునీటి పథకం కార్మిక కుటుంబాలు

వేతన బకాయిలు, పీఎఫ్ వెంటనే చెల్లించాలంటూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు మంగళవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. తాగునీటి పథకంలో దాదాపు 600 మంది కార్మికులు వెయ్యి గ్రామాలకు తాగునీరందిస్తున్నారన్నారు. అలాంటి కార్మికులకు జీతాలు, పీఎఫ్ చెల్లించకపోవడం సరికాదన్నారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

చిత్తూరు బ్యాటర్ల సూపర్ షో..

సెంచరీలతో చెలరేగిన అభిషేక్ రెడ్డి, జ్ఞానేశ్వర్

404 పరుగుల భారీ స్కోరు.. కర్నూలుపై ఘనవిజయం

సీనియర్ వన్డే సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



అభిషేక్‌రెడ్డి (145), జ్ఞానేశ్వర్ (146), హరిశంకర్ రెడ్డి (6 వికెట్లు)

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సీనియర్ వన్డే సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ మ్యాచ్‌లో చిత్తూరు బ్యాటర్లు చెలరేగిపోయారు. మంగళవారం స్థానిక అనంతపురం క్రికెట్ స్టేడియం (ఆర్డీటీ)లో పోటీలు ప్రారంభయ్యాయి. తొలిరోజు చిత్తూరు, కర్నూలు జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన చిత్తూరు నిర్ణీత 50ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 404 భారీ స్కోరు చేసింది. అభిషేక్ రెడ్డి (138 బంతుల్లో 12 బౌండరీలు, 5 సిక్సర్లతో 145), జ్ఞానేశ్వర్ (127 బంతుల్లో 21 బౌండరీలు, 3 సిక్సర్లతో 146) సెంచరీలతో 298 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. సూర్య హాఫ్ సెంచరీ (84)తో ఆకట్టుకున్నాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కర్నూలు జట్టు.. చిత్తూరు బౌలర్ల ధాటికి తేరుకోలేకపోయింది. 38.3 ఓవర్లలో 187 పరుగులకే కుప్పకూలింది. దీంతో చిత్తూరు 217 పరుగుల తేడాతో విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో అనంతపురం, కడప జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 49.5 ఓవర్లలో 226 పరుగులకు ఆలౌటైంది. వినయ్‌కుమార్ (60), సంతోష్‌కుమార్ (42), షేక్ కమిల్ (38), రోహిత్ రోషన్ (34) పర్వాలేదనిపించారు. కడప బౌలర్ హరిశంకర్ రెడ్డి 6 వికెట్లు తీసి అనంత జట్టు నడ్డివిరిచాడు. అనంతరం బరిలోకి దిగిన కడప 48.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జహీర్‌బాషా అజేయ అర్ధ శతకం (73)తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ప్రమాదమా.. ఉద్దేశపూర్వకమా..?

కాలిపోయిన తాగునీటి పథకం ప్యానల్ బోర్డు

ఘటనపై అనుమానాలు



ఉరవకొండ తాగునీటి శుద్ధి కేంద్రం


కాలిపోయిన విద్యుత్ ప్యానల్ బోర్డు

కూడేరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఉరవకొండ నియోజకవర్గానికి తాగునీరు సరఫరా చేసే తాగునీటి పథకంలోని విద్యుత్ ప్యానల్ బోర్డు కాలిపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రమాదవశాత్తు కాలిపోయిందా, ఉద్దేశపూర్వకంగానే కాల్చేశారా.. అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. మండలంలోని పెన్నహోబిలం రిజర్వాయర్ (పీఏబీఆర్)లో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ఇన్‌టెక్ వెల్‌తవ్వారు. తద్వారా డ్యాం నుంచి నీటిని తోడి, ఉరవకొండ నియోజకవర్గానికి సరఫరా చేస్తారు. ఇన్‌టెక్ వెల్‌లో నీటిని తోడటానికి ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానల్ బోర్డు (సాఫ్ట్ స్టార్టర్) ఈనెల 2న కాలిపోయినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గుర్తించారు. ప్యానల్ బోర్డు విలువ రూ.10 లక్షలు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. దీంతో నియోజకవర్గంలోని గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. వెరసి నీటి ఎద్దడి తలెత్తింది. నీటి సమస్య సృష్టించేందుకు ప్యానల్ బోర్డు ఉద్దేశపూర్వకంగా కాల్చేశారా.. అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత తేవాలన్న కుట్రలో భాగంగా ఈ దుశ్చర్యకు పాల్పడ్డారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

పోలీసులకు ఫిర్యాదు

పీఏబీఆర్‌లోనున్న శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలోని విద్యుత్ ప్యానల్ బోర్డు (సాఫ్ట్ స్టార్టర్) కాలిపోవడంపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఈనెల 7న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. దీనికి సంబంధించి విద్యుత్ శాఖ అధికారులకు లెటర్ పంపినట్లు ఉరవకొండ సీఐ మహానంది తెలిపారు.

రెండ్రోజుల్లో ఏర్పాటు చేస్తాం

పీఏబీఆర్‌లోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ఇన్‌టెక్ వెల్‌లో కాలిపోయిన విద్యుత్ ప్యానల్ బోర్డును రెండ్రోజుల్లో ఏర్పాటు చేస్తాం. ఆ వెంటనే ఉరవకొండ నియోజకవర్గానికి నీరు సరఫరా చేస్తాం. విద్యుత్ ప్యానల్ బోర్డు ప్రమాదశాత్తు కాలిపోయిందా.. ఉద్దేశపూర్వకంగా కాల్చేశారా అన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

-సురేష్, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యుఎస్

నిర్లక్ష్యం ఖరీదు..!

(5వ పేజీ తరువాయి)

ఓ ఇంట్లో టైల్స్ పరిచేందుకు వెళ్లినప్పుడు వారికి పరిచయమైంది. మొదట స్నేహం.. ఆ తరువాత ప్రేమగా మారింది. నరేష్‌కు నాలుగేళ్ల క్రితమే పెళ్లి అయింది. పిల్లలు లేరు. తనను రెండో పెళ్లి చేసుకోవాలని తన్మయి ఒత్తిడి తెచ్చింది. అందుకే ఆమెను నరేష్ చంపేశాడు' అని ఎస్పీ వివరించారు. ఈ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించినందుకు వన్ టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నరేష్ వినియోగించిన బైక్, హత్యకు వినియోగించిన రెండు బండరాళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి ఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించారు.

తెలియని వయసులో..

వివాహమైన నరేష్‌ను తన్మయి ఇష్టపడింది. ఆమెను నరేష్ శారీరకంగా వాడుకుని వదిలేయాలని భావించాడు. కానీ ఆమె పెళ్లి చేసుకుంటాడని భావించింది. ఇదే ఆమె ప్రాణాలమీదకు తెచ్చింది. నెల రోజుల నుంచి ఆమె పెళ్లి విషయమై ఒత్తిడి తెస్తోంది. నరేష్ దాటవేస్తూ వచ్చాడు. ఈ నెల 3వ తేదీ రాత్రి 9గంటల సమయంలో కడుపు నొప్పిగా ఉందని, కూల్ డ్రింక్స్ కోసమని చెప్పి ఇంటి నుంచి తన్మయి బయటకు వెళ్లింది. అటునుంచి అటే నరేష్‌తో కలిసి బైక్‌లో వెళ్లింది. ఇంటికి తిరిగిరాకపోవడంతో 4వ తేదీన తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 7వ తేదీ ఎనుముల కాపరులు తన్మయి శవాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. అన్ని రోజులపాటు మిస్సింగ్ కేసు దర్యాప్తులో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది

ఇంటి నుంచి వెళ్లిపోయాక..

తనమ్మయిని 3వతేదీ రాత్రి నగరంలోని ఓ లాడ్జికి నరేష్ తీసుకెళ్లాడు. దాదాపు ఒక రోజంతా అక్కడే గడిపారు. ఆ సమయంలో పెళ్లి గురించి తన్మయి ఒత్తిడి తెచ్చింది. ఇద్దరు భార్యలైతే కష్టమవుతుందని నరేష్ భావించాడు. ఆమెను వదిలించుకునేందుకు 4వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో అనంతపురం నుంచి బైక్‌పై కూడేరు మండలం గొట్కూరు పొలాల్లోకి తీసుకెళ్లాడు. అది ఎప్పుడూ వారిద్దరూ కలుసుకునే స్థలం. అందుకే తన్మయి అనుమానించకుండా వెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ కూడా పెళ్లి గొడవ జరగడంతో నరేష్ బండరాయితో మోది ఆమెను హత్య చేశాడు.

దర్యాప్తులో నిర్లక్ష్యం..

తన్మయి మిస్సింగ్ కేసు ఈ నెల 4న నమోదైంది. రాయదుర్గానికి చెందిన బాలుపై తన్మయి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. నరేష్‌కు చివరి కాల్ చేసిందని, అతనిపైనా అనుమానం ఉందని చెప్పారు. దీంతో నరేష్‌ను పోలీసులు 4వ తేదీ పిలిపించారు. తన పరిచయం, చివరి కాల్ వాస్తవమేనని, కానీ తను ఎక్కడికెళ్లిందో తెలియదని నరేష్ కట్టు కథ చెప్పాడు. పోలీసులు అతని మాటలను నమ్మి వదిలేశారు. అవసరమైతే పిలుస్తామని, మళ్లీ రావాలని సూచించారు. అప్పటికి తన్మయి లాడ్జిలోనే ఉంది. పోలీసులు నరేష్‌ను తమ అదుపులో పెట్టుకుని ఉన్నా, అతని కదలికలపై నిఘా వేసినా తన్మయి హత్య జరిగేది కాదు. ఈ నిర్లక్ష్యమే సీఐ సస్పెన్షన్‌కు ప్రధాన కారణం. కానీ, పోలీసుల పరంగా జరిగిన ఈ నిర్లక్ష్యాన్ని ఆ శాఖ అధికారులు దాచిపెడుతున్నారు. సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఈ ఏడాది సెప్టెంబరు ఒకటో తేదీన వన్‌టౌన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎనిమిది నెలలకే సస్పెండ్ అయ్యారు.

సంక్షేమ పథకాలు కట్: ఎస్పీ

తన్మయి హత్య కేసు నిందితుడు నరేష్ కుటుంబానికి అన్ని ప్రభుత్వ పథకాలు అందకుండా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని ఎస్పీ జగదీష్ తెలిపారు. వారి ఆస్తులను అటాచ్ చేసేలా చూస్తామని అన్నారు. దోషికి త్వరగా శిక్ష పడేలా చూస్తామని అన్నారు. న్యాయాధికారులతో మాట్లాడి, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసులలో దోషులకు వీలైనంత త్వరగా శిక్ష పడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

కఠిన శిక్ష పడేలా చూడండి

అనంతపురం, జూన్10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో జరిగిన ఇంటర్ విద్యార్థిని హత్య, బాలికపై గ్యాంగ్ రేప్ కేసులో పూర్తి ఆధారాలతో దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలీసు శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామని వారితో అన్నారు. ఈ రెండు ఘటనలపై ఉండవల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్త, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డాతో మంగళవారం ఆయన సమీక్షించారు. అనంతపురంలో ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య, రామగిరి మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచారం కేసు దర్యాప్తు వివరాలను ముఖ్యమంత్రికి సీఎస్, డీజీపీ వివరించారు. ఈ ఘటనలు దారుణమని సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రెండు కేసుల పూర్వాపరాలు తెలుసుకున్న అనంతరం పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, చార్జిషీటు దాఖలు చేయాలని, విచారణ వేగంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధ పెట్టి పక్కగా ఆధారాలు సేకరించాలని, దోషులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని సీఎం ఆదేశించారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నోళ్లు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలని అన్నారు. ఆడ బిడ్డలపై క్షణికావేశంలోనో, గంజాయి మత్తులోనూ, వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందన్నారు. చట్టం అంటే భయం లేకపోవడంతోనే నేరగాళ్లు అడ్డు అదుపులేకుండా వ్యవహరించారని అన్నారు. ఇప్పటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. ముఖ్యంగా గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానన్నారు. వంద శాతం మార్పు కనిపించాలని అన్నారు.

తిరునాళ్లలో కొట్టినందుకే హత్య

పెనకచెర్లలో బాలుడి హత్య కేసు ఛేదింపు

నిందితుడి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశులు

గార్లదిన్నె, జూన్ 10(ఆంధ్రజ్యోతి): చిన్నగొడవ బాలుడి హత్యకు దారితీసింది. శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని పెనకచెర్లలో జరిగిన తిరునాళ్లలో అందరిముందు తనను కొట్టి అవమానించాడని యశ్వంత్ (17)ను బండారు దివాకర్ హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ కౌలుట్లయ్య, ఎస్‌ఐ మహమ్మద్ గౌస్‌బాషాతో కలిసి అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు కేసు ఛేదింపు వివరాలు వెల్లడించారు. శివరాత్రి పండుగ సందర్భంగా పెనకచెర్లలో చితంబరప్ప స్వామి తిరునాళ్ల నిర్వహించారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన యశ్వంత్, బండారు దివాకర్ మధ్య చిన్నపాటి గొడవ తలెత్తింది. ఆ సమయంలో దివాకర్‌ను యశ్వంత్ కొట్టాడు. దీంతో ఇరువురిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి, సర్దిచెప్పారు. తనను కొట్టిన యశ్వంత్‌పై దివాకర్ కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే మూడురోజుల క్రితం గ్రామంలో గాలిమిషన్ వద్ద యశ్వంత్ ఉన్నట్లు తెలుసుకున్న దివాకర్ కట్టితీసుకుని ద్విచక్రవాహనంలో వెళ్లాడు. యశ్వంత్ కనిపించగానే వెంట తెచ్చుకున్న కట్టితో యశ్వంత్ తల, మెడపై విచక్షణారహితంగా దాడి చేసి, చంపేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా బండారు దివాకర్‌ను అరెస్టు చేసి, ద్విచక్రవాహనం, హత్యకు ఉపయోగించిన కట్టెను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. సమావేశంలో జమేదార్ అంజినరెడ్డి, సిబ్బంది కృష్ణ, దివాకర్, ఫరూక్, నరేష్, వెంకటేష్, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



బసవరాజు(ఫైల్)

బొమ్మనహాళ్, జూన్, 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉంతకల్లు గ్రామంలో ఓ వ్యక్తి అదృశ్యమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బొమ్మనహాళ్ ఎస్‌హెచ్ఓ కమాల్ బాషా తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉంతకల్లుకి చెందిన కురుబ బసవరాజు (35) గతనెల 26న తన ఊరికే చెందిన రవి అనే వ్యక్తితో కలిసి క్లీనర్ పని చేసేందుకు హైదరాబాద్‌కు లారీలో వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో బసవరాజు భార్య అనంతమ్మ.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. రవి మాత్రం వెంటనే గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. రవిని కుటుంబ సభ్యులు ప్రశ్నించగా స్వగ్రామానికి వస్తుండగా.. తెలంగాణలోని మహబూబ్ నగర్ టోల్‌ప్లాజా వద్ద లారీకి డీజిల్ పట్టిస్తుండగా బసవరాజు కనిపించకుండా పోయాడని చెప్పాడు. అనంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ తెలిపారు.

చెరువులో పడి బాలుడి మృతి

చెన్నేకొత్తపల్లి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్యాదిండి గ్రామానికి చెందిన బాలుడు దీక్షిత్ (7) మంగళవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అంజలి, ప్రసాద్ దంపతుల కుమారుడు దీక్షిత్ దుస్తులు ఉతకడానికి వెళ్తున్న అవ్వతో కలిసి చెరువు వద్దకెళ్లాడు. అక్కడ అవ్వ దుస్తులు ఉతుకుతుండగా దీక్షిత్ ప్రమాదవశాత్తు చెరువులోపడి మునిగిపోయాడు. కొద్దిసేపటికి పక్కన ఉన్న వారు గమనించి బాలుడి తాత కాటమయ్యకు తెలిపారు. చెరువులోకి మునిగిపోయిన బాలుడిని బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

రెవెన్యూలో బదిలీల కుదుపు

32మంది డీటీలు, 38మంది ఆర్ఐలకు స్థానచలనం

11 మంది సర్వేయర్లు, ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లు కూడా..

నలుగురికి ఇన్‌చార్జి తహసీల్దార్ బాధ్యతలు

అనంతపురం టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖలో పెద్దఎత్తున బదిలీలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలకు అవకాశం ఇవ్వడంతో అత్యంత కీలకమైన రెవెన్యూశాఖ బదిలీలపైనే అందరి దృష్టి ఉండేది. జిల్లా అధికారులు సైతం ఈశాఖ బదిలీలపై తర్జనభర్జన పడ్డారు. ఎట్టకేలకు రెవెన్యూశాఖ బదిలీలకు ఆఖరిరోజు కావడంతో సోమవారం రాత్రికే కలెక్టర్ వినోద్‌కుమార్ ఆమోదముద్ర వేశారు. దీంతో మంగళవారం బదిలీల జాబితాను కలెక్టరేట్ అధికారులు వెల్లడించారు. 32 మంది డిప్యూటీ తహసీల్దార్లు(డీటీలు), 38 మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు(ఆర్ఐలు), 11 మంది సర్వేయర్లు, ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లను బదిలీ చేశారు. మొత్తంమీద 88 మందికి స్థానచలనం కల్పించారు. రెవెన్యూశాఖలో ఏళ్లతరబడి ఒకేచోట తిష్టవేసిన వారిని బదిలీల్లో కదిలించారు. ఇంకా కొంతమంది ఫెవికాల్స్ అధికార పార్టీ నాయకుల సిఫార్సులతో కోరుకున్న స్థానాలకు వెళ్లడం చర్చకు తావిస్తోంది. జూనియర్ అసిస్టెంట్లు, ఇతర కిందస్థాయి సిబ్బంది సైతం వందమందివరకు ఈబదిలీలలో కదిలారని అధికారులు అంటున్నారు. భారీమొత్తంలో బదిలీలు రెవెన్యూశాఖలో ఓ కుదుపు కుదిపాయి.

ఇన్‌చార్జి తహసీల్దార్లుగా నలుగురు..

రెవెన్యూ శాఖ సాధారణ బదిలీల్లో 32 మంది డిప్యూటీ తహసీల్దార్లకు స్థానచలనం కల్పించారు. ఇందులో నలుగురు డీటీలకు నాలుగు మండలాలకు ఇన్‌చార్జి తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. వీరిలో చంద్రశేఖర్(గుత్తి), సూర్యప్రతాప్ (శింగనమల), మహబూబ్‌బాషా (పుట్లూరు), చంద్రమోహన్‌రావు (విడపనకల్లు) ఇన్‌చార్జి తహసీల్దార్లుగా నియమితులయ్యారు. అనంతపురంఅర్బన్ నియోజకవర్గ ఎన్నికల అధికారిగా వెంకటేశులు, గుంతకల్లుకు బసవకుమార్‌ను నియమించారు.

డీఆర్‌డీఏలో 90 మంది..

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా డీఆర్‌డీఏలో 90 మందిని బదిలీ చేశారు. దీంతో బదిలీల ప్రక్రియ ముగిసింది. అనంతపురం జిల్లాలో 41 మంది, శ్రీసత్యసాయిలో 49మంది ఉద్యోగులకు స్థానచలనం కల్పించారు. అనంతపురం జిల్లా పరిధిలోని పామిడి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్‌గా ఉన్న రాజ్యలక్ష్మిని పీడీ కార్యాలయానికి, శింగనమల నియోజకవర్గ స్వీప్ ఏపీఎంగా ఉన్న శివప్రసాద్‌ను పీడీ కార్యాలయానికి బదిలీ చేశారు. పీడీ కార్యాలయంలో ఉన్న ఏపీఎం అనితాదేవిని బుక్కరాయసముద్రానికి, అక్కడ పనిచేస్తున్న నారాయణస్వామిని గుమ్మఘట్టకు పంపారు. కంబదూరు ఎఫ్‌పీఓ ఏపీఎంగా ఉన్న ఎం నారాయణస్వామిని కళ్యాణదుర్గానికి బదిలీ చేశారు. 31మంది సీసీలు, ఐదుగురు అటెండర్లకు స్థానచలనం కల్పించారు. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో ధర్మవరం ఏరియా క్లస్టర్ కోఆర్డినేటర్‌గా ఉన్న ఎంకే సత్యనారాయణను పుట్టపర్తి పీడీ కార్యాలయానికి బదిలీ చేశారు. 11 మంది ఏపీఎంలు, 33మంది సీసీలు, నలుగురు అటెండర్లను బదిలీ చేశారు.

ఏడీ సాకులు ..!

అర్ధరాత్రి తర్వాత ఏడీల బదిలీ జాబితా విడుదల

ఆపేయాలని మంత్రి కార్యాలయం ఆదేశం

ఆందోళనలో వ్యవసాయ అధికారులు

అనంతపురం అర్బన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖలో బదిలీల ప్రక్రియ ఆద్యంతం గందరగోళంగా సాగింది. చివరికి బదిలీల తుది జాబితా విడుదలలోనూ జాప్యం చేశారు. సోమవారం సాయంత్రం నుంచి బదిలీల జాబితా కోసం అధికారులు నిరీక్షించారు. ఎట్టకేలకు అర్ధరాత్రి తర్వాత ఏడీల బదిలీల జాబితాను విడుదల చేశారు. ఉమ్మడి అనంత జిల్లాకు సంబంధించి 73 మంది ఏడీలను బదిలీ చేశారు. ఇందులో అనంత ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు ఏడీలను బదిలీ చేయడంతోపాటు పలువురు ఏడీలు కర్నూలు, చిత్తూరు జిల్లాలకు బదిలీ అయ్యారు. కర్నూలు, చిత్తూరు నుంచి మరికొందరు ఉమ్మడి అనంత జిల్లాకు బదిలీ చేస్తూ జాబితా విడుదల చేశారు. బదిలీల జాబితా విడుదల కావడంతో తమకు కేటాయించిన కొత్త స్థానాలకు వెళ్లేందుకు ఆయా వ్యవసాయ అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో వ్యవసాయ శాఖలో ఏడీల బదిలీల ఉత్తర్వులను తక్షణమే ఆపేయాలని రాష్ట్ర కమిషనరేట్‌కు వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు సమాచారం. రెండు రోజుల తర్వాత జాబితాలో మార్పులు చేసి మరో జాబితాను విడుదల చేస్తామని స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో ఏడీల బదిలీ ఉత్తర్వులను ఆపేస్తున్నట్లు ఆ శాఖ వాట్సాప్ గ్రూప్‌లో ఉన్నతాధికారులు మెసేజ్ పెట్టారు. దీంతో ఏడీలు తలలు పట్టుకుంటున్నారు. పక్షం రోజులుగా బదిలీల కోసం నానాతంటాలు పడ్డామని, తీరా జాబితా విడుదలైన తర్వాత ఆపేయడం ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బదిలీల ఉత్తర్వులను పక్కన పెట్టడంతో ఎవరికి ఏఏ స్థానాలు కేటాయిస్తారోనని వ్యవసాయ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్...

అనంతపురం అర్బన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్ ఖాన్ కర్నూలుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ధనుంజయను నియమించారు. ఉద్యాన శాఖ ఏడీ నరసింహారావు నెల్లూరు మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఏలూరు జిల్లా భీమవరంలో పనిచేస్తున్న ఏడీ దేవానంద్‌ను నియమిస్తూ ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు హెచ్‌ఓలు బదిలీ అయ్యారు. ఉద్యాన డీడీ కార్యాలయంలో టెక్నికల్ హెచ్‌ఓగా పనిచేస్తున్న పల్లవిని కుప్పంకు, రాప్తాడు హెచ్‌ఓ రత్నకుమార్ అనంతపురం రూరల్‌కు, ఉరవకొండ హెచ్‌ఓ నెట్టికంటయ్య నార్పలకు, ధర్మవరం హెచ్‌ఓ అమరేశ్వరి చిగిచెర్లకు, నంద్యాలలో పనిచేస్తున్న దివ్య రాప్తాడుకు, రాయదుర్గంలో పనిచేస్తున్న మౌనిక చిత్తూరు జిల్లా వి కోటకు బదిలీ అయ్యారు.

జిల్లా భూగర్భ గనుల శాఖ డీడీ..

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా భూగర్భ గనుల శాఖ డీడీ వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. జిల్లా భూగర్భగనుల శాఖ డీడీగా ఉన్న వెంకటేశ్వర్లును అమరావతిలో ఉన్న రాష్ట్ర భూగర్భగనుల శాఖ డైరెక్టరేట్‌కు బదిలీ చేశారు. గత అక్టోబరులో ప్రధాన కార్యాలయం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లుపై ఆరు నెలల్లోనే బదిలీ వేటు వేశారు. వెంకటేశ్వర్లు పనితీరు, అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలోనే బదిలీ చేసినట్లు తెలిసింది. మైన్స్ డీడీ బదిలీకావడంతో ఆశాఖలోని ఉద్యోగులు, లీజు కాంట్రాకర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కోవలో మరి కొందరు ఆశాఖ ఉద్యోగులు కూడా ఉన్నట్లు సమాచారం. ఒకటిరెండు రోజుల్లో వీరు కూడా బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. డీడీ వెంకటేశ్వర్లు స్థానంలో ఎవరినీ నియమించలేదు.

ఇద్దరు డీడీఏలు..

అనంతపురం అర్బన్, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు డీడీఏలు బదిలీ అయ్యారు. ఆత్మా డీపీడీగా పనిచేస్తున్న మద్దిలేటిని నంద్యాల రైతు శిక్షణాకేంద్రం డీడీఏగా, భూసార సంరక్షణా కేంద్రం డీడీఏ శివప్రసాద్‌ను కడప జిల్లా భూసార సంరక్షణా కేంద్రానికి బదిలీ చేస్తూ... ఓడీపై ఒంగోలు భూసార సంరక్షణా కేంద్రం డీడీఏగా నియమించారు.

15 మంది లీడింగ్ ఫైర్‌మెన్ బదిలీ..

52 మంది ఫైర్‌మెన్ కూడా..

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లా అగ్నిమాపక శాఖలో 15 మంది లీడింగ్ ఫైర్‌మెన్, 52 మంది ఫైర్‌మెన్, 10 మంది డ్రైవర్ ఆపరేటర్లను బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేవారు. వారిలో కొందరు ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారున్నారు. రిక్వెస్ట్ పెట్టుకున్నవారికీ స్థానచలనం కల్పించారు.

లీడింగ్ ఫైర్‌మెన్ బదిలీల వివరాలివీ..

ఉద్యోగి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
చిన్నవెంకటరాముడు	గుంతకల్లు	అనంతపురం
తిరుపాలు	మడకశిర	పుట్టపర్తి
యోగేంద్ర	రాయదుర్గం	గుంతకల్లు
శివప్రసాద్	తాడిపత్రి	గుంతకల్లు
భాస్కర్‌నాయక్	ఉరవకొండ	ధర్మవరం
హరినాథ్‌రెడ్డి	ధర్మవరం	మడకశిర
వెంకటేశ్వరయ్య	అనంతపురం	తాడిపత్రి
శ్రీకాంత్	మడకశిర	రాయదుర్గం
రామచంద్రప్ప	పుట్టపర్తి	మడకశిర
మల్లికార్జునరెడ్డి	పెనుకొండ	అనంతపురం
జీవీ చలపతి	పుట్టపర్తి	ధర్మవరం
దేవలనాయక్	పుట్టపర్తి	కదిరి
మల్లారెడ్డి	రాయదుర్గం	కళ్యాణదుర్గం
రంజిత్‌కుమార్	రాయదుర్గం	హిందూపురం

9 మంది ఏడీఏలు...

అనంతపురం అర్బన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అనంత జిల్లాకు సంబంధించి వ్యవసాయ శాఖలో 9 మంది ఏడీఏలు బదిలీ అయ్యారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు సోమవారం అర్ధరాత్రి బదిలీల జాబితాను విడుదల చేశారు.

ఏడీఏ	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
సత్యనారాయణ	కదిరి	ఉరవకొండ
అల్తాఫ్ అలీఖాన్	హిందూపురం	అనంతపురం
ఎం. రవి	అనంతపురం	తాడిపత్రి
కృష్ణయ్య	ధర్మవరం	హిందూపురం
చెంగలరాయుడు	తాడిపత్రి	ఆలూరు, కర్నూలు జిల్లా
కృష్ణమీనన్	మడకశిర	పెనుకొండ
సనావుల్లా	రైతుశిక్షణా కేంద్రం, పుట్టపర్తి	కదిరి
లక్ష్మానాయక్	రాయదుర్గం	ధర్మవరం
పద్మజ	ఉరవకొండ	రాయదుర్గం

16 మంది బీట్ ఆఫీసర్ల బదిలీ

ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లు కూడా..

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అటవీశాఖ పరిధిలో 16 మంది బీట్ ఆఫీసర్లు, ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లు, ముగ్గురు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లను బదిలీ చేస్తూ ఇన్‌చార్జి డీఎఫ్ఓ శ్యామల ఉత్తర్వులు జారీ చేశారు.

బీట్ ఆఫీసర్ల బదిలీల వివరాలు

ఉద్యోగిపేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
రామేశ్వరమ్మ	కైరేవు, కళ్యాణదుర్గం	గంగినేపల్లి, బుక్కపట్నం
స్వర్ణలత	డీ హోన్నూర్, కళ్యాణదుర్గం	మడ్డిపల్లి, గుత్తి
స్రవంతి	ఎదురుదొన, కదిరి	కుర్లి, కదిరి
రమణారెడ్డి	ఎర్లంపల్లి, బుక్కపట్నం	గూనిపల్లి, బుక్కపట్నం
వెంకటరమణ	మడ్డిపల్లి, గుత్తి	దాడితోట, బుక్కపట్నం
మహబుబ్‌బాషా	దొరిగిల్లు, కదిరి	డీ హోన్నూర్, కళ్యాణదుర్గం
సూర్యనారయణ	దాడితోట, బుక్కపట్నం	కైరేవు, కళ్యాణదుర్గం
అమర్‌నాథ్	నారసింపల్లి, బుక్కపట్నం	ఎర్లంపల్లి, బుక్కపట్నం
సునంద	గంగినేపల్లి, బుక్కపట్నం	మైలసముద్రం, బుక్కపట్నం
రవిచంద్రారెడ్డి	ఎల్లుట్ల, అనంతపురం	అమగొండపాల్యం, బుక్కపట్నం
ఉషారాణి	ఎర్రకొండ, పెనుకొండ	ఎల్లుట్ల, అనంతపురం
రాహుల్	గంగిరెడ్డిపల్లి, బుక్కపట్నం	ఎర్రకొండ, పెనుకొండ
గంగాద్రి	బుక్కపట్నం	మండ్లపల్లి, పెనుకొండ
మహదేవప్ప	అమగొండపాల్యం, బుక్కపట్నం	మండ్లపల్లి, పెనుకొండ
గౌతమి	బద్దలాపురం, పెనుకొండ	పెనుకొండ
ప్రదీప్‌తేజ	నల్లమాడ, బుక్కపట్నం	బుక్కపట్నం
సెక్షన్ ఆఫీసర్లు..		
కుళ్లాయప్ప	మడకశిర, పెనుకొండ	హిందూపురం, పెనుకొండ
మల్లికార్జున	సోషల్ ఫారెస్ట్, అనంతపురం	ధర్మవరం, బుక్కపట్నం
	అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు..	
దివాకర్	పెనుకొండ	మడకశిర, పెనుకొండ
గిరీష్	దుర్గం, అనంతపురం	దాడితోట, బుక్కపట్నం
శ్రీరాములు	కుర్లి, కదిరి	ఎదురుదొన, కదిరి

రేపట్నుంచి దరఖాస్తులు

కొత్తచెరువు, జూన్10(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికిగాను ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశానికి ఈనెల 12 నుంచి జూలై 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు డీఈఓ కిష్టప్ప మంగళవారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలోచేరే విద్యార్థులకు 14 సంవత్సరాలు, ఇంటర్ చేరేవారికి పదో తరగతి పాసై, 15 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. దరఖాస్తులు చేసుకునేవారు రీరీర్ఖ్యిఇౌ ఞ్భటఖిజ్ౌౌజ్ూ్యఇఃజౌరి.జీ వెబ్‌సైట్‌లోగానీ, ఏఐ సెంటర్లలోగానీ వివరాలు పొందవచ్చన్నారు. లేటు ఫీజు రూ.200తో ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని డీఈఓ వివరించారు.

చీనీ కాయలు టన్ను రూ.33వేలు

అనంతపురంరూరల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం చీనీకాయలు టన్ను గరిష్టంగా రూ.33వేలు, కనిష్టంగా రూ.5వేలు, సరాసరి రూ.20వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 838 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

మరో ఏడుగురి అరెస్ట్

బాలికపై అత్యాచారం కేసులో 13కు చేరిన అరెస్టుల సంఖ్య

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రత్న



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రత్న

పుట్టపర్తిరూరల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లి గ్రామానికి చెందిన బాలికపై జరిగిన అత్యాచారం కేసులో పరారీలో ఉన్న నిందితులు మరో ఏడుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, ధర్మవరం టూటౌన్ సీఐ రెడ్డెప్పతో కలిసి ఆమె కేసు వివరాలను వెల్లడించారు. ఏడుగుర్రాలపల్లికి చెందిన బాలికపై అత్యాచారం కేసులో సోమవారం ఆరుగురిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మరో ఏడుగురిని మంగళవారం రామగిరి సమీపంలో సీఐ శ్రీధర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో అదేగ్రామానికి చెందిన బూదిద రాజేష్, తూము హేమంత్, చిన్నబాసి కార్తీక్, బాసి సోనప్ప, బూడిద రాజేంద్ర, కనగానపల్లి మండలం తల్లిమడుగుల గ్రామానికి చెందిన అంకె ముక్తానంద ఘటనతో ప్రమేయం ఉన్న ఓ బాలుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరందరూ 15 ఏళ్ల బాలికపై వివిధ సమయాలలో అత్యాచారం చేశారన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ అధ్వర్యంలో రామగిరి సీఐ శ్రీధర్, ధర్మరం టూటౌన్ సీఐ రెడ్డెప్ప తమ సిబ్బందితో కలిసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, త్వరలో వారిని అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.

సీమకు పూర్తి నీటి వాటా ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

రాయదుర్గంరూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాయలసీమకు రావాల్సిన పూర్తి నీటివాటా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున డిమాండ్ చేశారు. రాయదుర్గంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తుంగభద్ర జలాశయంలో పూడిక పెరిగిపోయిందన్నారు. దీంతో 20 టీఎంసీలు తక్కువగా నీరు నిల్వ చేసుకోవాల్సి వస్తోందన్నారు. టీబీ డ్యాం నీటితో 1.80 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నారన్నారు. పూడిక కారుణంగా నీరు ఆగిపోతే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పూడిక తీతకు ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. రిజర్వాయర్ గేట్లు దెబ్బతిన్నాయనీ, వాటిని వెంటనే మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, అధ్యక్షుడు నరసింహులు పాల్గొన్నారు.

పీఆర్‌లో 15 మంది ఏఈల బదిలీ

బదిలీ అయిన వారి వివరాలు..

ఉద్యోగి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
క్రిష్ణజ్యోతి	క్యూసీ సబ్‌డివిజన్-1	ఎంఈఓ, శింగనమల
కవిత	పీఆర్ఐ డివిజన్, అనంతపురం	ఎంఈఓ, కళ్యాణదుర్గం
లక్ష్మీదేవి	పీఆర్ఐ డివిజన్, అనంతపురం	పీఐయూ, పెనుకొండ
పద్మావతి	పీఐయూ, తాడిపత్రి	క్యూసీ-1, అనంతపురం
గోపాల్ నాయక్	పీఐయూ, కళ్యాణదుర్గం	క్యూసీ-2, అనంతపురం
తిరుపాలు	పీఐయూ, ఉరవకొండ	పీఆర్ఐ డివిజన్ అనంతపురం
వరప్రసాద్	పీఐయూ, తాడిపత్రి	ఎంఈఓ, యాడికి
మల్లేష్ నాయక్	ఎంఈఓ, గుంతకల్లు	ఎంఈఓ, గుత్తి
ఓబులేసు	ఎంఈఓ, గుత్తి	పీఐయూ, ఉరవకొండ
ఓబులదాస్	క్యూసీ-1, అనంతపురం	ఎంఈఓ, ధర్మవరం
శోభారాణి	పీఐయూ, కళ్యాణదుర్గం	ఎంఈఓ, బత్తలపల్లి
అరుణ్‌కుమార్	డీపీఆర్ఈఓ, పుట్టపర్తి	ఎంఈఓ, ముదిగుబ్బ
రామకృష్ణ	క్యూసీ, పెనుకొండ	ఎంఈఓ, మడకశిర
ఏకాంబరేశ్వరీదేవి	డీపీఆర్ఈఓ, కడప	డీపీఆర్ఈఓ, పుట్టపర్తి
వెంకటరెడ్డి	ఎంఈఓ, గాలివీడు	పీఐయూ, పుట్టపర్తి

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని పంచాయతీ రాజ్ విభాగంలో 15 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు బదిలీ అయ్యారు. వీరిలో ఊదేళ్ల సర్వీసు ఒకేచోట పూర్తి చేసుకున్నవారు, రెక్విస్ట్ పెట్టుకున్నవారు ఉన్నారు. రిక్వెస్ట్ పెట్టుకోకున్నా.. గతేడాదే బదిలీపై వచ్చిన వారికి కూడా మళ్లీ స్థానచలనం కల్పించడం గమనార్హం. వీరికి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు సమాచారం. గతేడాదే ఇక్కడికి వచ్చామనీ, అప్పుడే బదిలీ చేయడం ఏంటని వారు వాపోతున్నారు. గతేడాది బదిలీల్లో భాగంగా రాప్తాడు నుంచి క్వాలిటీ కంట్రోల్‌కు వచ్చిన ఏఈని 8 నెలలు తిరక్కుండానే ధర్మవరానికి బదిలీ చేశారు. క్యూసీలో ఉన్న వారిని మాత్రం మరో ప్రాంతానికి మార్చారు. పీఆర్, పీఐయూ నుంచి వచ్చిన వారికి కూడా క్యూసీలో స్థానం కల్పించడం విమర్శలకు తావిస్తోంది.

ఐదుగురు జూనియర్ అసిస్టెంట్ల బదిలీ

జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి నాగరాజనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. సాయి, దుర్గమ్మ, శాలిని, భారతి, రాజేశ్వరి బదిలీ అయిన వారిలో ఉన్నారు.

మార్కెటింగ్ శాఖలో పలువురి బదిలీ

అనంతపురం రూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మార్కెటింగ్ శాఖలో సోమవారం అర్ధరాత్రి వరకు బదిలీల ప్రక్రియ కొనసాగింది. గుత్తి మార్కెట్ కమిటీలో గ్రేడ్-3 కార్యదర్శిగా పనిచేస్తున్న బాలాజీరావు గుంతకల్లుకు, అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్న కృపావతి శింగనమలకు, నాగేంద్ర కదిరికి, కేశవకుమార్ కళ్యాణదుర్గానికి బదిలీ అయ్యారు. కళ్యాణదుర్గంలో పనిచేస్తున్న ఈశ్వరప్రసాద్ పుట్టపర్తికి, వెంకటేషులు ఉరవకొండ నుంచి అనంతపురానికి, కేదార్ శింగనమల నుంచి హిందుపురానికి, పోతక్క తాడిపత్రి నుంచి ఉరవకొండకు వెళ్లారు. అనంతపురం యూడీసీగా పనిచేస్తున్న తిరుపాల్ హిందూపురానికి, ఎల్‌డీసీ మల్లిక అనంతపురం నుంచి ధర్మవరానికి, బిడ్ క్లర్‌గా అనంతపురంలో పనిచేస్తున్న శైలాజాకుమారి హిందుపురానికి, శింగనమల మార్కెట్ కమిటీలో గ్రాడర్‌గా పనిచేస్తున్న హాజీబాబా ఉరవకొండకు బదిలీ అయ్యారు. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిర అసిస్టెంట్ కార్యదర్శిగా పనిచేస్తున్న నాగేంద్రకుమార్‌ను తాడిపత్రికి, కదిరి కమిటీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న కవితను తాడిపత్రికి, వీఎన్ కిశోర్‌కుమార్ హిందుపురం నుంచి అనంతపురానికి, సంపత్‌కుమార్ హిందుపురం నుంచి అనంతపురానికి, పణిగోపాల్ పెనుకొండ నుంచి హిందుపురానికి, యూడీసీ నాగేంద్ర హిందుపురం నుంచి అనంతపురానికి, కదిరిలో ఎంఎస్‌గా పనిచేస్తున్న రూపను పుట్టపర్తికి, హిందూపురంలో బిడ్ క్లర్క్‌గా పనిచేస్తున్న లక్ష్మీప్రియను అనంతపురం మార్కెట్ కమిటీకి బదిలీ చేశారు.

నేడు, రేపు భారీ వర్షాలు: కలెక్టర్

అనంతపురం టౌన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో బుధ, గురువారాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచించినట్లు అనంత కలెక్టరు వినోద్‌కుమార్ తెలిపారు. ఈనేపథ్యంలో ఉమ్మడి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం ఓప్రకటనలో ఆయన సూచించారు. వర్షాల సమయంలో చెట్లకింద, పాతభవనాల కింద ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు అనవసరంగా బయట తిరగకుండా ఉండాలని సూచించారు.

నేరాలకు పాల్పడితే ఉపేక్షించం

ఎవ్వరూ కాపాడలేరు... జిల్లా నుంచి బహిష్కరిస్తాం

డీఐజీ డాక్టర్ షిమోషి



అనంతపురం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): చిన్నారులు, మహిళలు, బలహీనులపై అత్యాచారాలు, దాడులకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోషి హెచ్చరించారు. నేరాలకు పాల్పడే వారిని ఎవరూ కాపాడలేరన్నారు. రేంజ్ పరిధిలో ఇటీవల మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, దాడులపై డీఐజీ స్పందించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఇలాంటి పాశవిక ఘటనలకు పాల్పడేవారికి ప్రభుత్వ పథకాలు, రాయితీలు ఆపేసేలా ప్రత్యేకంగా సిఫార్సు చేస్తామన్నారు. అత్యాచారం, దాడులు చేసే వారిపై రౌడీషీట్లు తెరుస్తామన్నారు. అవసరమైతే జిల్లా నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. కొంతమంది రౌడీషీటర్లు అమాయకులను బెదిరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చాయన్నారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడేవారిలో ఎంతపెద్దవారున్నా.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఐజీ హెచ్చరించారు.

నేడు అనంతకు షర్మిల రాక

అనంతపురం న్యూటౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్షురాలు షర్మిల బుధవారం జిల్లాకు రానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరవుతారన్నారు. కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

న్యూస్ బాక్స్

నాణ్యతలేని విత్తనకాయల తిరస్కరణ



విత్తనకాయలను పరిశీలిస్తున్న రైతులు

అనంతపురంరూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటుకలపల్లికి వచ్చిన వేరుశనగ విత్తన కాయలను రైతులు తిరస్కరించారు. మంగళవారం కర్నూలు జిల్లా నుంచి వంద క్వింటాళ్ల వేరుశన విత్తనకాయలు ఇటుకలపల్లి ఆర్‌ఎస్‌కే వచ్చాయి. వీహెచ్‌ఏ హేమ గ్రామ రైతులు విత్తనకాయలను పరిశీలించారు. లోడులో నుంచి ఐదు బ్యాగులు దింపి కాయలను పరిశీలించారు. కాయలు నాణ్యత లేకపోవడాన్ని గుర్తించారు. విషయాన్ని వీహెచ్‌ఏ మండల వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో విత్తన కాయల లోడ్‌ను సంబంధిత అధికారులు వెనక్కు పంపించేశారు. రైతులు, సర్పంచు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా సత్యనారాయణ

అనంతపురంరూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): అనంతపురం రూరల్ మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు సాధారణ బదిలీల ప్రక్రియలో డీఎస్‌ఓ కార్యాలయంలో సీఎస్‌డీటీగా పనిచేస్తున్న ఆయనను ఇక్కడకు కేటాయించారు. దీంతో గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న పోస్టుకు మోక్షంకలిగినట్లయింది. సీఎస్‌డీటీగా మహబూబ్ బాషా కణేకల్లు నుంచి బదిలీపై వచ్చారు. కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న వెంకటేషులు అనంతపురం అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఇక్కడ రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న మంజునాథ్ కంబదూరుకు బదిలీ అయ్యారు. శింగనమల రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న పునిత్‌బాబును ఇక్కడికి బదిలీ చేశారు. కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యువతేజ మణికంఠను అర్బన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా బదిలీపై రానున్నారు. రూరల్ మండల రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా పునిత్ బాబు విధుల్లో చేరారు.

పొగాకు వాడకంతో అనర్థాలు

ఆత్మకూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పొగాకు వాడకం మానేస్తే ఆరోగ్యంగా ఉంటారని పొగాకు నియంత్రణ జిల్లా వైద్యాధికారి నారాయణస్వామి, సీఐ హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం ప్రపంచ పొగాకు దినోత్సవం సందర్భంగా.. పొగాకు వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. పొగాకు వినియోగంవల్ల కలిగే అనర్థాలతో యువత పెడదోవ పడుతోందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ లక్ష్మణరావు,సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమల సీడీపీఓగా లలితమ్మ

శింగనమల, జూన్ 10(ఆంధ్రజ్యోతి): శింగనమల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓగా సి.లలితమ్మ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీడీపీఓ ఉమాశంకరమ్మ అనంతపురం రూరల్ ప్రాజెక్టుకు బదిలీకాగా.. అనంతపురం అర్బన్ ప్రాజెక్టులో సీడీపీఓగా విధులు నిర్వహిస్తున్న సి.లలితమ్మ శింగనమలకు బదిలీ అయ్యారు.

ట్రాక్టర్ ఢీకొని ఐదేళ్ల బాలుడి మృతి

అనంతపురం క్రైం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ ఢీ కొని ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లిలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. షికారి గణేష్ కుటుంబం స్థానికంగా సురేష్ బ్రిక్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తోంది. మంగళవారం గణేష్ ఐదేళ్ల కుమారుడు ట్రాక్టర్‌లో పెళ్లలు లోడ్ చేస్తున్న సమయంలో ట్రాక్టర్ వెనుకకు వెళ్లాడు. లోడ్ నిండగానే వెనుకకు తిప్పడంతో వెనుక టైర్ కింద పడి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. ఇటుకలపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్థల ఘర్షణలో వృద్ధుడు..

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లిలో జరిగిన భూవివాదంలో జరిగిన గొడవలో ఓ వృద్ధుడు మృతి చెందాడు. మంగళవారం రాచానపల్లికి చెందిన కోనయ్య (76), గంగాధర్ కుటుంబాల మధ్య వివాదం నెలకొంది. ఈ క్రమంలో ఇరువర్గాలు గొడవపడ్డారు. తోపులాటలో కోనయ్య కింద పడి మృతి చెందాడు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

నగరంలో విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందాడు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన అజయ్‌కుమార్ (22)నగరంలోని కోర్టు రోడ్డులోని ఓ ఇంటికి ఏసీ అమర్చడానికి మూడు రోజుల క్రితం వచ్చాడు. మంగళవారం ఫిటింగ్ చేసే సమయంలో విద్యుదాఘతానికి గురై అపస్మార స్థితిలో పడిపోయాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందాడు. టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం..

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లికి చెందిన బోయ స్రవంతి అనే యువతి అదృశ్యమైంది. మంగళవారం ఇంటి నుంచి బయటకెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. తల్లి జయలక్ష్మి ఇటుకలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బుక్కరాయసముద్రానికి చెందిన శ్రీకాంత్ అనే ఆర్మీ నుంచి బయటకు వచ్చిన ఓ వ్యక్తిపై అనుమానిస్తున్నారు.

మహిళ ఆత్మహత్య..

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లికి చెందిన ఓ మహిళ మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. ఐదేళ్ల క్రితం గొందిరెడ్డిపల్లికి చెందిన బండారు జ్యోతి(19), ఉప్పరపల్లికి చెందిన నగేష్ ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా నగేష్ అప్పులు చేయడం, మద్యం మత్తులో భార్యను తిట్టేవాడు. ఈక్రమంలో మనస్తాపానికి గురైన జ్యోతి మంగళవారం ఉరి వేసుకుని మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సకాలంలో రుణాలు రెన్యువల్ చేయాలి

శింగనమల, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పంటరుణాలు సకాలంలో రెన్యువల్ చేసి వడ్డీ రాయితీని అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్పయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం శింగనమల కెనరా బ్యాంకు మేనేజర్ మధుసూదన్‌కు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ.. వెబ్ ల్యాండ్ ఆధారంగా రుణాలు ఇవ్వాలని, వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేయాలని కోరారు. కార్యాక్రమంలో నాయకులు మధుయాదవ్, మునిస్వామి, నేసే మధు, నారప్ప పాల్గొన్నారు.



బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

అంగన్‌వాడీ భవనాలకు గ్రహణం

● వైసీపీ పాలనలో మొండిగోడలకే పరిమితం ● ఇరుకు గదుల్లో చిన్నారుల ఇక్కట్లు





పాపినేపాళ్యంలో అర్ధాంతరంగా ఆగిన అంగన్‌వాడీ భవన నిర్మాణం, గార్లదిన్నె ఇందిరమ్మ కాలనీలో ఇరుకు గదిలో పిల్లలు

గార్లదిన్నె, జూన్10(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ భవనాలకు గ్రహణం పట్టింది. లక్షలాది రూపాయలతో భవనాలు నిర్మించి...అంగన్‌వాడీల రూపురేఖలు మారుస్తామని వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా నాడు-నేడు కింద నిర్మాణాలు మొదలు పెట్టింది. వాటిని పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని గార్లదిన్నె, కల్లూరు సెక్టార్లలో మొత్తం 58 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. గార్లదిన్నె సెక్టార్‌లో ఓబుళాపురం, మర్తాడు గ్రామాల్లో మినీ అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. 29 మెయిన్ సెంటర్లు ఉన్నాయి. కల్లూరు సెక్టార్ పరిధిలో మినీ కేంద్రాలు ఆరు ఉండగా.. 28 మెయిన్ కేంద్రాలు ఉన్నాయి. గార్లదిన్నె సెక్టార్‌లో 10, కల్లూరు సెక్టార్ పరిధిలో 9 కేంద్రాలు అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. గార్లదిన్నె, ముకుందాపురం, పాపినేపాళ్యం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు వైసీపీ ప్రభుత్వంలో నాడు- నేడు కింద భవనాలు మంజురయ్యాయి. పాపినేపాళ్యం భవనానికి రూ.6 లక్షలు, గార్లదిన్నెకు రూ. 7 లక్షలు మంజూరయ్యాయి. గత ప్రభుత్వంలో ఆర్భాటంగా నిర్మాణాలు ప్రారంభించారు కానీ పూర్తి చేయలేదు. నిధులు లేకపోవడంతో అర్ధాంతరంగా మొండిగోడలతో దర్శనమిస్తున్నాయి. ఇరుకు గదుల్లో నిర్వహిస్తుండడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి భవనాలను పూర్తి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

త్వరలోనే నిర్మాణాలు పూర్తి చేస్తాం

ఇందిరమ్మ కాలనీ, పాపినేపాళ్యం, ముకుందాపురం గ్రామాల్లో చేపట్టిన అంగన్‌వాడీ భవనాలకు మంజూరైన నిధుల వరకు నిర్మాణాలు జరిగాయి. నిధుల మంజురుకు ఉన్నాతాధికారులకు నివేదికలు పంపాం. మంజూరైన వెంటనే నిర్మాణాలు పూర్తి చేయిస్తాం.

-లక్ష్మణ్, ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ముకుందాపురం, గార్లదిన్నె, పాపినేపాళ్యం గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలు పూర్తి కాలేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిర్మాణాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వినియోగించుకున్నాం. మిగిలిన నిర్మాణాలకు త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. నిధులు మంజూరయితే నిర్మాణాలు పూర్తి చేయిస్తాం.

-వాణిశ్రీ, అంగన్‌వాడీ సూపర్ వైజర్

చెరువుల మరమ్మతులు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణాల పనులు వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం, ధర్మవరం డివిజన్లకు సంబంధించిన జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ కోసం అంచనాల గురించి చర్చించారు. చెరువుల పరిస్థితిని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. పేరూరు ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన రూ.22 కోట్ల జైకా నిధులు వినియోగం, వివరాలపై చర్చించారు. పేరూరు ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల కోసం మంజూరైన రూ. 1.21 కోట్ల నిధులు ఎంత వరకూ వినియోగించారని ఆరా తీశారు. కనగానపల్లి చెరువు కట్ట నిర్మాణం, పేరూరు డ్యాంకు సాగు నీరు అందించే పరిటాల ర వీంద్ర సాగు నీటి కాలువ, దుబ్బార్లపల్లి నుంచి నసనకోట చెరువుకు నీళ్లు ఇవ్వడానికి కాలువ తవ్వకం కోసం సర్వే నివేదిక వంటి విషయాలపై అధికారులతో ఆరా తీశారు. పండమేరు వంకపై నెమలివరం దగ్గర, ఇతర ప్రదేశాల్లో అవసరమైన చోట చెక్‌డ్యాంల నిర్మాణం గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. అవసరమైన వాటికి అంచనాలు సిద్ధం చేస్తే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల

అనంతపురం కల్చరల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్యకేసు నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎస్‌బీఎన్ విద్యాసంస్థల కార్యదర్శి నిర్మల డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎన్జీఓ హోంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నేటి సమాజంలో మహిళలపై హింస విపరీతంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో వచ్చిన మార్పు హింస పెరుగుదలకు కొంతవరకు దోహదం చేస్తోందన్నారు. మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ... మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలంటే యువతలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వీరు యాదవ్, సరళ, ఐద్వా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతిపై ఆందోళన

అనంతపురం టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ చేసిన మహిళమృతి చెందడం వివాదంగా మారి ఆసుపత్రివద్ద కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఈ ఘటన మంగళవారం జిల్లాకేంద్రంలోని సూర్యానగర్ నందుగల ఓ ప్రైవేట్ ఆసుపత్రి వద్ద చోటుచేసుకుంది. గార్లదిన్నె మండలం కమలాపురం గ్రామానికి చెందిన నౌషిదా(50) కడుపునొప్పితో బాధపడుతుండేది. కుటుంబసభ్యులు సూర్యానగర్‌నందుగల జన్విక ఆసుపత్రికి తీసుకొచ్చి డాక్టర్లకు చూపించారు. పరీక్షించిన డాక్టర్లు ఆదివారం గర్భసంచి ఆపరేషన్ చేశారు. మంగళవారం నౌషిదా మరణించింది. డాక్టర్ల నిర్లక్ష్యం అంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. డాక్టర్లు మాత్రం చికిత్సలో ఎలాంటి పొరపాటు లేదని, కార్డియాక్ అరెస్ట్ కావడం వల్లనే చనిపోయిందని చెబుతున్నారు. పోలీసులు రంగప్రవేశం చేయడంతో వివాదం సద్దుమణిగింది.

సబ్సిడీ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి

గార్లదిన్నె, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో పంపిణీచేసే విత్తన వేరుశనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. మంగళవారం గార్లదిన్నె, కోటంక మర్తాడు గ్రామాల్లో సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 214 మంది రైతులకు 180 క్వింటాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు లక్ష్మి, నాగరాజు, శీనా, ఎర్రిస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

● నార్పల : మండలంలోని నడిమిదొడ్డి, నాయనపల్లి రైతు సేవ కేంద్రాలలో మంగళవారం ఖరీఫ్ సీజన్‌లో పంటలపై రైతులకు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త ఎం.జాహ్నవి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయ పథకాలు, భూసార పరీక్ష ఫలితాలు, రాయితీపై విత్తన పంపిణీ, యాంత్రీకరణ, పీఎం కిసాన్ పథకాల గురించి వివరించారు.

జిల్లాకు 2976 కొత్త వితంతు పింఛన్లు

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): జిల్లాకు కొత్తగా 2976 వితంతు పింఛన్లు మంజూరు చేశారు. ఈనెల 12, 13వతేదీలలో రెండు రోజుల పాటు కొత్తగా మంజూరు చేసిన వితంతు పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శైలజ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో భాగంగా 2023 డిసెంబరు 1వతేదీ నుంచి 2024 అక్టోబరు 31వతేదీ వరకు కుటుంబ యజమాని పెన్షన్ పొందుతూ మరణించినట్లైతే భార్యకు స్పౌజ్ క్యాటగిరి కింద జిల్లాకు 2976 వితంతు పింఛన్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇందులో 2976మందికిగానురూ.1.19కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. పింఛన్‌దారుల ఇళ్లవద్దకే వచ్చి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సొమ్ము అందజేస్తారని తెలిపారు.

యోగాపై అవగాహన కల్పించాలి: జేసీ

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): యోగా గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. మంగళవారం స్థానిక అశోక్‌నగర్‌లోని డీఎస్‌ఏ ఇండోర్‌స్టేడియంలో యోగాంధ్రలో భాగంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యోగా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. జిల్లా స్థాయి యోగా పోటీలను ఈనెల 14వతేదీ వరకు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, వివేకానంద యోగా కేంద్రం అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, శాప్ కోచ్‌లు అనీల్‌కుమార్, అలీ, నరేష్‌కుమార్, జెబీవుల్లా, సంధ్య, మంజుల, యోగా గురువులు గురు రాజా, కృష్ణవేణి పాల్గొన్నారు.

●అనంతపురం సెంట్రల్ : యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చునని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప పేర్కొన్నారు. మంగళవారం బ్రాహ్మణపల్లి ఎన్‌సీసీ కార్యాలయంలో జిల్లాసైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీ దేవి, ఎన్‌సీసీ కల్నల్ రోడ్రిగ్స్, డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, జేఎన్టీయూ ఎన్‌సీసీ కోఆర్డినేటర్ శారద, లెఫ్టినెంట్ జైనుబేగం, హెచ్‌ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

డ్వామా అనంతపురం క్లస్టర్ ఏపీడీగా శ్రీనివాసులు

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): డ్వామా అనంతపురం క్లస్టర్ ఏపీడీగా జల్లా శ్రీనివాసులు నియమితులయ్యారు. బద్వేలు డీఎల్‌డీఓగా ఉన్న జల్లా శ్రీనివాసులును డ్వామా అనంతపురం క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఇదివరకు అనంతపురం క్లస్టర్ ఏపీడీగా ఉన్న చెన్నకేశవులు తిరిగి ఆత్మకూరు ఏపీఓగా మాత్రమే ఉంటారు. జల్లా శ్రీనివాసులు ఇదివరకు జిల్లాలో జెడ్పీ డిప్యూటీ సీఈఓగా పనిచేశారు. రాయదుర్గం క్లస్టర్‌కు కళ్యాణదుర్గం డీఎల్‌డీఓ నాగేశ్వరరావు, ఉరవకొండ క్లస్టర్‌కు డ్వామా ఐబీ ఏపీడీ విజయ్ కుమార్, తాడిపత్రి క్లస్టర్‌కు పెద్దవడుగూరు ఏపీఓ పుల్లారెడ్డి ఇన్‌చార్జి ఏపీడీలుగా ఉన్నారు.

వైఎస్ భారతి, జగన్ క్షమాపణ చెప్పాల్సిందే

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వైఎస్ భారతి, జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలు, మహిళలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జేఎల్ మురళీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అర్బన్‌బ్యాంకులో ఛైర్మన్ జేఎల్ మురళీధర్ మాట్లాడారు. అమరావతితో పాటు రాష్ట్ర మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజును, జగన్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. శాతవాహనుల రాజధాని అమరావతిని బ్లూమీడియాలో రోతరాతలతో నీచాతినీచమైన దుష్ప్రచారం చేయించిన భారతి, జగన్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉన్న అమరావతి ప్రాంతాన్ని కించపరిచిన జగన్, బ్లూమీడియా, పేటీఎం బ్యాచ్‌పై మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా భవిష్యత్తులో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజాలు తెలుసుకుని మాట్లాడండి

రామగిరి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలో బాలికపై జరిగిన అత్యాచార ఘటన గురించి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రకాశ్‌రెడ్డి వాస్తవాలు మరచిపోయి మాట్లాడుతున్నాడని, ఆ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నడిపిన అరాచకాలు తెలియవా అని గుర్తు చేశారు. దళితులను హింసిస్తూ రెండు గ్రామాలను అగ్నికి ఆహుతి చేసిన సంఘటనలు మరచిపోయావా అని మండిపడ్డారు. పరిటాల కుటుంబంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాడని, బురద చల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు పోతన్న, రమణయ్య, కిష్టప్ప, పడిగన్న, బొమ్మయ్య పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, జూన్ 10(ఆన్‌లైన్): నియోజకవర్గంలోని నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహించే జాబ్ మేళా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యంతోనే జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేళాకు 50 కంపెనీలకు పైగా వస్తాయని వివరించారు. నిరుద్యోగురులు ఒరిజనల్ సరిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఏదైనా సందేహం ఉంటే 9010039901, 8341366022కు ఫోన్ చేయవచ్చుని తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే వారికి కనీస సదుపాయాలు కల్పించాలని మండల అధికారులుకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, మండల కన్వీనర్ అశోక్, నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డి, రవీంద్ర, కేశన్న, మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనారాయణ, ఓబులపతి, ఆది, సోము, మల్లేశు తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తిని చాటారు: మాంచో ఫెర్రర్



మహిళా హాకీ జట్టును అభినందిస్తున్న ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో జిల్లా మహిళా జట్టు విజేతగా నిలిచి మహిళా శక్తిని చాటారని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్ అభినందించారు. ఇటీవల భీమవరంలో జరిగిన ఏపీ రాష్ట్రస్థాయి జూనియర్ ఉమెన్స్ హాకీ చాంపియన్‌షిప్-2025 పోటీల విజేతగా నిలిచిన జిల్లా హాకీ బాలికల జట్టును మంగళవారం స్థానిక ఆర్డీటీ ప్రధాన కార్యాలయంలో ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలతో జిల్లా కీర్తి ప్రతిష్ఠలు దేశవ్యాప్తంగా ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముఖ్యులు అనీల్‌కుమార్, సాయికృష్ణ, అస్లాం, రవికాంత్ రమణ, మహేష్, హిమబిందు, శంకర్, సంతోష్, అక్రం భాషా, వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, క్లబ్ సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): బాలకృష్ణ రియల్ హీరో అని, అటు రాజకీయ, ఇటు సినిమా రంగంలో విశేష సేవలందిస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కొనియాడారు. నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక అనంతపూర్ క్లబ్‌లో పద్మశ్రీ ఘంటసాల సంగీతకళాభారతి ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ సంగీత విభావరి నిర్వహించారు. మొదట కేక్‌కట్ చే శారు. బాలయ్య పాటలతో కళాకారులు ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో అనంతపూర్ క్లబ్ కార్యదర్శి కేశవరెడ్డి, టీడీపీ నాయకులు సింగవరం రవి, మాసినేని రామయ్య, నాగన్న, ఎన్‌బీకే హెల్పింగ్ హ్యాండ్స్ జగన్, మాజీ మేయర్ స్వరూప, లలితకళాపరిషత్ కార్యదర్శి పద్మజ, డాక్టర్ హేమలత, రవికాంత్‌రమణ, సురేష్‌బాబు పాల్గొన్నారు.

బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌస్‌మొుద్దీన్



బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న గౌస్‌మొుద్దీన్

అనంతపురం అర్బన్: సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఆయన అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్‌మొుద్దీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం నగరంలోని క్లాక్ టవర్ వద్ద టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూప, నాయకులు సరిపూటి రమణ, లక్ష్మీనాయుడమ్మ, నారాయణస్వామి యాదవ్, రమేష్, మణికంఠబాబు, రాంబాబు, చేపల హరి, సరళ, చరిత పాల్గొన్నారు.

ఆదిశంకరుడి స్వరూపమే పరమాచార్య స్వామి

అనంతపురం కల్చరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మానికి విఘాతం కలిగినపుడు భగవంతుడు ఏదో ఒకరూపంలో వస్తారని, అలా వచ్చిన స్వరూపమే స్వామి పరమాచార్య అని సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్ అన్నారు. పరమాచార్య స్వామి 132వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద సాయి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సాయి ట్రస్టు సిబ్బంది రాజు, రాఘవేంద్ర, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

నార్పల, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీను తక్షణమే అమలు చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దయ్య, సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చాపల రామాంజి, సుధాకర్, నారాయణప్ప, పెద్దక్క, ఎర్రప్ప, రామాంజి, వరలక్ష్మి పాల్గొన్నారు.

జీతాలివ్వాలని కార్మికుల ఆందోళన

అనంతపురం టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించి ఆదుకోవాలని కార్మికులు మొరపెట్టుకున్నారు. వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో మంగళవారం బోధనాసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు,సెక్యూరిటీ గార్డులు వైద్యకళాశాలలో నిరసన చేపట్టారు. ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు రాజారెడ్డి, రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ.. జీతాలు ఇవ్వకపోతే ఎలా బతుకుతారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణుడు, మనోహర్, శోభ, ప్రశాంత్, షామీదా, లక్ష్మీదేవి, నారప్ప పాల్గొన్నారు.

8 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

గార్లదిన్నె, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కనుంపల్లిలో రెండు రోజుల క్రితం టీడీపీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రసాద్, నల్లమ్మ వర్గాలు పరస్పరం రాళ్లు, కట్టెలతో దా డి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘర్షణకు సంబంధించి ప్రసాద్, నల్లమ్మ ఫిర్యాదు మేరకు మంగళవారం ఇరువర్గాలకు చెందిన 8 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆర్డీటీ సేవలపై కేంద్రంతో చర్చించాలి

అనంతపురం సెంట్రల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఆర్డీటీ సేవలు కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వంతో మరోసారి చర్చించి అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను బహుజన లాయర్స్ ఫోరం(బీఎల్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నారాయణప్ప కోరారు. కార్యక్రమంలో బీఎల్ఎఫ్ నాయకులు మహేశ్వరి, సాయివెంకటేశులు, పార్వతి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం బోల్తా : వ్యక్తికి తీవ్రగాయాలు

గార్లదిన్నె, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లూరు వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా ప డిన ప్రమాదంలో సూర్యనారాయణ అనే వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. అనంతపురం పట్టణానికి చెందిన సూర్యనారాయణ ప్యాపిలి లో దేవరకు వెళ్లి తిరిగి వెళుతున్నాడు. కల్లూరు వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో కార్పొరేషన్ ఉద్యోగి మృతి

బుక్కరాయసముద్రం, జూన్10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బి.కొత్తపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురం కార్పొరేషన్ ఉద్యోగి రామాంజనేయులు (45) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... బి.కొత్తపల్లికి చెందిన రామాంజనేయులు అనంతపురం కార్పొరేషన్‌లో కాంట్రాక్టు ఉద్యోగి పని చేస్తున్నాడు. విధులు ముగించుకుని 10-30 గంటల సమయంలో బి.కొత్తపల్లి వద్ద ఆటో దిగాడు. జాతీయ రహదారి దాటుతుండగా గుత్తి నుంచి అనంతపురం వెళుతున్న పార్చునర్ వాహనం ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యూస్ బాక్స్

పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



తాడిపత్రి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): స్థానిక నందలపాడులోని పెద్దమ్మ తల్లి ఆలయం మూడవ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మకు మహిళలు బోనాలు సమర్పించారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్న సంతర్పణం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుమార్‌రెడ్డి, గూడ ఆదినారాయణరెడ్డి, చిట్టిబాబు, లక్ష్మయ్య, నాగేశ్వర్‌రెడ్డి, బాలన్న పాల్గొన్నారు.

మహిళకు ఆర్థికసాయం

గుంతకల్లు టౌన్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): స్థానిక రోటరీ స్కూల్ వద్ద నివాసముంటున్న గాయిత్రి అనే వృద్ధురాలు పది రోజుల క్రితం మరణించింది. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని ఆమె కుమార్తె లక్ష్మిదేవి స్థానిక ఆ నలుగురు సేవా సమితిని సంప్రదించగా.. ఆ సమితి సభ్యులు మంగళవారం రూ.ఐదువేల ఆర్థిక సాయం చేశారు.

అన్నదాతా సుఖీభవకు అర్హుల గుర్తింపు

యాడికి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలో అన్నదాతా సుఖీభవ పథకానికి ప్రభుత్వం నుంచి పరిశీలనకు వచ్చిన జాబితాలో 12,219 మంది రైతులు ఉన్నారని, వీరిలో 11,203 మందిని అర్హులుగా గుర్తించామని ఏఓ మహబూబ్‌బాషా మంగళవారం తెలిపారు. 1016 మందిని అనర్హులుగా గుర్తించామని తెలిపారు.

ఎంపీడీఓగా కరుణసాగర్



యల్లనూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండల ఎంపీడీఓగా కరుణసాగర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కొన్ని నెలలుగా ఇక్కడ ఇన్‌చార్జి పాలన కొనసాగుతోంది. ప్రస్తుతం జరిగిన సాధారణ బదిలీల్లో చిలమత్తూరు నుంచి కరుణసాగర్ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఆయన ఇన్‌చార్జి ఎంపీడీఓ వాసుదేవరెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు.

టీడీపీ నాయకుడికి విప్ పరామర్శ

బొమ్మనహాళ్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవగిరికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు అప్పారావు బళ్లారిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మూడు రోజుల క్రితం మోకాలు ఆపరేషన్ చేయించుకున్నారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మంగళవారం బళ్లారికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు.

సబ్సిడీ విత్తనాల పంపిణీ

గుమ్మఘట్ట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. కలుగోడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీటీప్రాజెక్ట్ ఛైర్మన్ కాలవ రాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కాలవ సన్నన్న, నాయకులు గోవిందప్ప, రామాంజినేయులు, తిప్పేస్వామి, ఓబన్న, మల్లికార్జున పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు డైరెక్టర్‌కు సన్మానం

కణేకల్లు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా నియామకమైన యూ చాంద్‌బాషాను మండల ఫర్టిలైజర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఇందులో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు మహేష్ గుప్తా, సభ్యులు శరత్, అశోక్, తుకారం, అరుణాచలం పాల్గొన్నారు.

ఇంటి స్థలాల పరిశీలన

శెట్టూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ములకలేడు గ్రామ రెవెన్యూ పరిధిలోని కనుకూరు గ్రామంలోని తోపు, పరంబోకు భూముల్లో పలువురు ఇళ్లను నిర్మించుకున్నారు. తమకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని వారు ఇటీవల తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టికు వినతి పత్రం అందజేశారు. దీంతో ఆయన మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి.. వారి స్థలాలను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని తహసీల్దార్ తెలిపారు.

ఫిజియోథెరపీపై అవగాహన

రాయదుర్గంరూరల్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఫిజియోథెరపీపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు ఎంపీడీఓ కొండన్న తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి హైదరాబాద్‌లోని నైజాం ఇనిస్టిట్యూట్ వైద్యులు రమేష్, సంతోష్‌కుమార్ ఈ శిక్షణ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

13న ద్విచక్రవాహనాల వేలం

తాడిపత్రి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వివిధ కేసులో స్వాధీనం చేసుకున్న 15 ద్విచక్రవాహనాలను పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వేలం వేస్తున్నట్లు టౌన్ సీఐ సాయిప్రసాద్ మంగళవారం తెలిపారు. అలాగే రూరల్ పోలీస్ స్టేషన్‌లోనూ శుక్రవారం 15 ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు నిర్దేశించిన రుసుం రూ.3వేలు చెల్లించి పాల్గొనవచ్చునన్నారు.

ముగిసిన కిశోరి వికాసం

ఉరవకొండ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వేసవి శిక్షణలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ప్రైమరీ స్కూల్లో చేపట్టిన కిశోరి వికాసం కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. వజ్రకరూరు, ఉరవకొండలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి పాల్గొన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఇందులో ఏసీడీపీఓ యల్లమ్మ, ఏపీఎంలు శివయ్య, లలిత, సూపర్‌వైజర్లు రబియా, తిరుపాల్ బాయి, రాజమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

● గుంతకల్లుటౌన్: కిశోరి వికాసం శిక్షణ తరగతుల్లో భాగంగా బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై స్థానిక సత్యనారాయణపేట, మారుతి నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం బాలికలకు అవగాహన కల్పించారు. ఇందులో డీసీపీయు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకట్వేరి, సూపర్‌వైజర్లు శ్రీదేవి, పుష్పవతి, కౌన్సిలర్ మాణిక్యమ్మ, ఏఎన్ఎం భారతి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

● బొమ్మనహాళ్:మండలంలోని శ్రీధరఘట్టలో అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత ఎంపీహెచ్ఓ శివప్రసాద్, మహిళపోలీస్ నవ్యమానస, ఎడ్యూకేటర్ విజయభారతి పాల్గొన్నారు.

● బెళుగుప్ప: స్థానిక సచివాలయం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కిశోరి వికాసం ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బాలికలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఇందులో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సూపర్‌వైజర్ అరుణ, సచివాలయ సిబ్బంది వహీదా, భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● తాడిపత్రి: పట్టణంలోని టైలర్స్‌కాలనీ-1 సచివాలయంలో కిశోరి వికాస సమ్మర్ క్యాంప్‌లో భాగంగా బాల్యవివాహాలతో అనర్థాలపై అవగాహన కల్పించారు. ఇందులో కౌన్సిలర్ హుస్సేన్‌బాషా, ఎంఈఓ నాగరాజు, సీడీపీఓ సాజిదాబేగం, మహిళా పోలీసు సాయి వైష్ణవి, సూపర్‌వైజర్ రామలక్ష్మి, నారాయణమ్మ పాల్గొన్నారు.



శ్రీధరఘట్టలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

కరుణించవా.. వరుణదేవా..!

● ముందస్తుగా పత్తి సాగు ● వాన రాక అయోమయంలో రైతులు



తిరుణాంపల్లి వద్ద వాడుతున్న పత్తి మొలకలు

యాడికి, జూన్10(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో భాగంగా ముందస్తుగా పత్తి విత్తనం నాటిన రైతులు వర్షం కోసం నిరీక్షిస్తున్నారు. మండలంలోని వీరారెడ్డిపల్లి, తిరుణాంపల్లి, చిక్కేపల్లి, కమలపాడు, కుందనకోట, గుడిపాడు గ్రామాల్లో సుమారు 1500 ఎకరాల్లో ముందస్తుగా పత్తివిత్తనం నాటారు. మొలకలు వచ్చాయి. విత్తనం వేసిన తర్వాత నుంచి వర్షాలు పడకపోవడంతో కొంతమంది పొలాల్లో విత్తనం మొలకెత్తనేలేదు. మరికొందరు రైతుల పొలాల్లో మొలకెత్తిన మొలకలు సైతం వాడుతున్నాయి. దీంతో రైతులు వర్షం కోసం నిరీక్షిస్తూ ఉన్నారు. సాగుచేసిన పత్తి విత్తనం మొలకెత్తని రైతులు.. పొలాన్ని దున్నేసి.. వర్షంపడితే మరలా విత్తనం సాగు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ముందస్తు పత్తిసాగు రైతుల పరిస్థితిపై మండల వ్యవసాయశాఖ అధికారి మహబూబ్‌బాషాను ఆరాతీయగా జూన్ 15 తర్వాత పత్తిసాగుకు అనుకూలమని తెలిపారు. ముందస్తు వర్షాలతో కొంత మంది రైతులు పత్తివిత్తనం వేశారని, దీంతో ఇప్పటికే కొద్దిమంది రైతులు నష్టపోయారని అన్నారు. కాగా, ప్రతిరోజూ ఆకాశం మేఘావృతం అవుతుండడం.. మేఘాలు ఊరిస్తుండటంతో ఏదో ఒక రోజు వర్షం పడకపోతుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు.

ఇక మా ఆటలు సాగవా..!

పాఠశాలలు రెండు రోజుల్లో పునఃప్రారంభం



బెళుగుప్ప, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల్లో బడి పిల్లలు పల్లెల్లో సందడి చేశారు. దాదాపు నెలన్నర పాటు క్రికెట్, గోళీల ఆట, చిల్లా కట్టె తదితర ఆటలతో సంతోషంగా గడిపారు. గ్రామాల్లోని ఆరు బయళ్లల్లో పిల్లల ఆటలతో సందడి.. సందడిగా ఉండేది. ఈ యేడాది ముందుగానే వర్షాలు రావడంతో.. నీటి కుంటలు, వంకలు పొంగిపొర్లాయి. వాటిల్లో పిల్లలు ఈత కొడుతూ సరదా చేశారు. ఉదయం ఇంటి నుంచి వెళ్లిన పిల్లలు.. ఏకంగా సాయంత్రం తిరిగి వచ్చేవారు. కాగా గురువారంతో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. వేసవి సెలవులు ముగుస్తున్నాయి. ఇక రోజులు మళ్లీ రావంటూ పిల్లలు మరింత ఎక్కువ సమయం ఆటలకు కేటాస్తున్నారు.

← అవులెన్నలో క్రికెట్ ఆడుతున్న పిల్లలు

రామసాగరం వంతెన నిర్మాణానికి ఓకే

ఆర్థిక మంత్రి చొరవతో రూ.91 కోట్లు మంజూరు



వంతెన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు (ఫైల్)

బెళుగుప్ప, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామసాగరం గ్రామం వద్ద వంతెన నిర్మాణానికి రూ.91 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడి పెన్నానదిపై ఉన్న వంతెన మీదుగా అనంతపురం మండలానికి రాకపోకలు సాగేవి. కూడేరు మీదుగా 47 కిలోమీటర్లలోపే ప్రయాణించి.. జిల్లా కేంద్రానికి చేరుకునేవారు. బీఏబీఆర్ బ్యాక్ వాటర్ వల్ల ఈ వంతెన కూలిపోయింది. దీంతో ఆత్మకూరు మండలం మీదుగా 65 కిలోమీటర్లు ప్రయాణించి జిల్లా కేంద్రానికి చేరుకుంటున్నారు. రామసాగరం గ్రామం వద్ద వంతెనను నిర్మిస్తే దాదాపు 20 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. అంతేకాకుండా బెళుగుప్ప మండలంతోపాటు ఉరవకొండ మండలంలోని రాంపురం మండల ప్రజలకూ ఉపాధి లభిస్తుంది. బస్సు సౌకర్యముంటే రోజూ పట్టణానికి వెళ్లి కూలీపనులు చేసుకుంటారు. దీంతోపాటు రాయదుర్గం, కర్ణాటక చిత్రదుర్గం, మొలకాల్మూరు ప్రాంత ప్రజలకూ అనుకూలంగా ఉంటుంది. ఈ వంతెన నిర్మాణం కోసం మండల వాసులు దాదాపు 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు.

గత ఎన్నికల సమయంలో ఈ వంతెనను నిర్మాస్తామని నాడు పయ్యావుల కేశవ్ మండల ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారం చేపట్టాక అక్కడ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. నూతన ప్రభుత్వం ఆ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఎన్నో ఏళ్ల కల సాకారం అవుతుండటంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మనూరు నారాయణస్వామి

రేపు టీడీపీ విజయోత్సవ ర్యాలీ

గుంతకల్లు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించి.. ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకుడు గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పరిటాల శ్రీరాములు కల్యాణ మండపంలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బలమైన కేడర్, కార్యకర్తల కృషి వల్లే గత ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లగా టీడీపీ కార్యకర్తలను పలురకాలుగా ఇబ్బందులు పెట్టినా.. కార్యకర్తలు పార్టీని వీడకుండా.. అన్నివర్గాల వారిని వేధిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కృషి చేశారన్నారు. ఈ విజయం సాధించి.. ఏడాది కావడంతో నిర్వహించే ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండారు ఆనంద్, బీఎస్ కృష్ణారెడ్డి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుమ్మనూరు వెంకటేశులు, తలారి మస్తానప్ప, పాల మల్లికార్జున, గుజరీ మహమ్మద్ ఖాజా, కృపాకర్, ఫజులు, అంజి పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు

కళ్యాణదుర్గం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... విద్యతో వ్యాపారం చేస్తున్న ఆ సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విద్యాసంస్థలకు ఎటువంటి అనుమతులూ లేకున్నా జిల్లా విద్యాశాఖాధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని, ఇప్పటికైనా ఆ అధికారులు స్పందించకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్, మురళి, అఖిల్ రఘు, మోహన్, జగదీష్, రమేష్, మనీ, గోపి, మను, యుగంధర్ పాల్గొన్నారు.

పొలాల దారిని తవ్వేశారు..

పోలీసు స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



పాల్తూరు పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

విడపనకల్లు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలో హావళిగి గ్రామం నుంచి కళవళ్లి తిప్ప గ్రామానికి వెళ్లే దారిని హావళిగి గ్రామానికి చెందిన రైతు, టీచర్ లక్ష్మినారాయణ సోమవారం రాత్రి తొవ్వేశారని, దీంతో తాము పొలాలకు వేళ్లే దారి లేకుండా పోయిందని ఆ గ్రామ రైతులు వాపోయారు. ఈ మేరకు మంగళవారం వారు పాల్తూరు పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. పూర్వ కాలం నుంచి ఈ దారి ఉందని, ఇప్పుడు ఆ దారిని తన పొలం ఉందని లక్ష్మినారాయణ ఎక్స్‌కవేటర్‌తో తొవ్వించేశారని వాపోయారు. తద్వారా వందల ఎకరాల పొలాలకు దారి లేకుండా పోయిందన్నారు. వర్షకాలం కావటంతో పొలాల్లో పనులు చేయాల్సి ఉందని, లేకుంటే తమ పొలాలు బీడువారిపోతాయని వాపోయారు. గ్రామస్థులందరికీ ఉపయోగపడే దారిని తొలగించిన ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పాల్తూరు ఎస్ఐ మరాహరికి ఫిర్యాదు చేశారు.

జేవీవీ సభ్యత్వ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేవీవీ నాయకులు

గుత్తి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద జేవీవీ సభ్యత్వ పోస్టర్‌ను ఆ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. జేవీవీ రాష్ట్ర మాజీ నాయకుడు రంగన్న మాట్లాడుతూ.. 36 సంవత్సరాలుగా సమాజంలో మూఢ నమ్మకాలను రూపుమాపి.. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జేవీవీ తీవ్ర కృషి చేస్తోందన్నారు. కావున ప్రతి ఒక్కరూ జేవీవీలో సభ్యుడిగా చేరాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు వెంకటరామి రెడ్డి, నాయకులు శ్రీధర్‌గౌడ్, దేశాయ్‌నాగరాజు, సీతానంద, రామదాసు, తిమ్మారెడ్డి, వెంకయ్య పాల్గొన్నారు.



నీటికుంటల పనుల పరిశీలన

కూడేరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని జల్లిపల్లి, చోళసముద్రం గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన నీటికుంటల తవ్వకాల పనులను డ్వామా పీడీ సలీంబాషా మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. జూన్ నెలాఖరిలోపు ఈ పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం కడదరకుంటలో నిర్మాణంలో ఉన్న పశువుల నీటి తొటెలను పరిశీలించారు. ఆయన వెంట ఉరవకొండ క్లస్టర్ ఏపీడీ విజయ్‌కుమార్, ఏపీఓ పోలేరయ్య, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

← పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సలీంబాషా

క్రైం న్యూస్..

చికిత్స పొందుతూ మహిళ మృతి



దేవమ్మ (ఫైల్)

బొమ్మనహాళ్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండల సరిహద్దులోని నేమకల్లు గేటు వద్ద ఈ నెల 5న ఓ ప్రైవేట్ బస్సు, బైకును ఢీకొన్న ప్రమాదంలో ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన దేవమ్మ (40) తీవ్రంగా గాయపడిన విషయం తెల్సిందే. ఆమె బెంగుళూరులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మంగళవారం మరణించింది. దేవమ్మకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. బళ్లారి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్ట్

తాడిపత్రి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని సజ్జలదిన్నె గ్రామం వద్ద వంకలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని మంగళవారం అరెస్ట్ చేసి.. రిమాండ్‌కు పంపినట్లు సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.26,570 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

గుమ్మఘట్ట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని జే వెంకటంపల్లి గ్రామంలో పొలాలకు వెళ్లే రస్తా విషయమై ఇరువర్గాల వారు మంగళవారం ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఇక వర్గానికి చెందిన సందీప్, సువర్ణమ్మ, రంగారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మరో వర్గానికి చెందిన ఇద్దరు గాయపడి రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గుమ్మఘట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బదిలీ అయిన అధికారులను సన్మానిస్తున్న సిబ్బంది

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

విడపనకల్లు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. విడపనకల్లు కార్యదర్శి మహబూబ్‌బాషా గుత్తి మండలం అబ్బేదొడ్డి గ్రామానికి, మాళాపురం గ్రామ కార్యదర్శి రమ్య అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్నారు. వారిని మండల అధికారులు, నాయకులు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షకీలాబేగం, ఈఓఆర్డీ సత్యఏసుబాబు, ఏఓ భాస్కర్‌బాబు, జడ్పీటీసీ హనుమంతు, సర్పంచ్‌లు తిప్పారెడ్డి, చంద్రశేఖర్, జనార్ధననాయుడు. టీడీపీ నాయకులు హనుమంతు, రాజు స్వామి, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు భీమిరెడ్డి, డొనేకల్లు సురేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

షైనింగ్ స్టార్ విద్యార్థికి అభినందన



మహేష్‌కు అవార్డు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

తాడిపత్రి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పద్మవాణి స్కూల్ విద్యార్థి మహేష్ పదో తరగతి అధిక మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడు. అనంతపురంలో సోమవారం మహేష్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ వినోద్ కుమార్ ఈ అవార్డుతో పాటు రూ. 20 వేల చెక్కును అందజేశారు. మంగళవారం మహేష్‌ను ఆ పాఠశాల అధినేత నాగిపీరయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ అలీమా, మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మికులు

గుత్తి, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీలోని ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే సమ్మె చేపడతామని సీఐటీయూ నాయకులు, కార్మికులు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం వారు స్థానిక మున్సిపల్ కమిషనర్ జబ్బర్‌మీయాకు సమ్మె నోటీస్ అందజేసిన వారు మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, ఆఫ్కాస్ రద్దు చేసి పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62సంవత్సరాలకు పెంచాలని.. తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు రాజా, కార్యదర్శి రవిశంకర్, ఉపాధ్యక్షుడు మురళీ, సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి నిర్మల, పీహెచ్‌వర్కర్ల అధ్యక్షుడు మహేష్, నాయకులు నరసింహులు, శేఖర్ పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం



గాలికి ఎగిరిపోయిన ఇంటి కప్పు

యల్లనూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం గాలీవాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఉరుములతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఈ సమయంలో భారీ గాలులు వీచడంతో చిలమకూరు ఆదర్శపాఠశాల సమీపంలో ఓ గృహానికి పైకప్పుగా వేసుకున్న రేకులు లేచిపోయాయి. నిత్యావసర వస్తువులన్నీ తడిచి ముద్దయ్యాయి.

గర్భిణులకు భోజనం ఏర్పాటు

బెళుగుప్ప, జూన్ 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సుమారు 50 మంది గర్భిణులు, బాలింతలకు బెళుగుప్పకు చెందిన కొండారెడ్డి భోజన వసతి కల్పించారు. ఇందులో తహసీల్దారు అనిల్ కుమార్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీపీ పెద్దన్న, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సర్పంచ్ రాము, టీడీపీ నాయకులు అనిల్ స్వామి, డాక్టర్లు పాల్గొన్నారు.



గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న నాయకులు